

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 8, అక్టోబర్ 2024 | 16 పేజీలు


## ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి



16లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

# రోహిణి హాస్పిటల్‌పై గందరగోళం



**అందరూ ఒకటై నిజం దాచారు**

**కలెక్టర్‌కు తప్పుడు నివేదిక అందించారు**

**అసలు విషయం పక్కకు నెట్టారు**

గుంతలు పడిన రోడ్లు

మరమ్మతులు మరిచిన వైనం

ప్రతి రోజు వేలల్లో పెరుగుతున్న భక్తుల రద్దీ

నిర్లక్ష్యంగా అధికారులు

**వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త:** హన్మకొండ రోహిణి ఆసుపత్రి వ్యవహారం రోజు రోజుకి కొత్త మలుపు తిరుగుతుంది. అందరూ ఒక్కటై అసలు విషయం పక్కన పెట్టి కలెక్టర్‌కు తప్పుడు నివేదిక అందించారు. మున్సిపాలిటి ఫైర్ అధికారి స్వయంగా పాత బిల్డింగ్‌కు మాత్రమే రిపోర్టు ఇచ్చానని స్వయంగా ఒప్పకున్నారు. కొత్తగా కట్టిన బిల్డింగ్‌లకు రిపోర్టు ఇవ్వలేదని యాజమాన్యంకు ఎంత చెప్పిన మాట వినడం లేదని ఆయనే వార్త ప్రతినిధికి తెలిపారు.

**-యాజమాన్యం తప్పుడు లెక్కలు చూపించారు**

రోహిణి హాస్పిటల్ కొత్త బిల్డింగ్‌కు ఫస్ట్‌ప్లోర్‌కు 1751.91స్క్వేర్ మీటర్లు ఉన్నట్లు చూపించారు. దాని విధంగా చూస్తే 4ఫ్లోర్‌లకుగాను 7561.59స్క్వేర్ మీటర్‌లు అవుతుంది.కాని బిల్డప్ ఏరియా మాత్రం 4వేల మీటర్లు అని లెక్కల్లో చూపించారు. దీని ప్రకారం చూస్తే నివేదికనే తప్పగా చూపించారు.అందులో లెక్కల తప్పులు ఇంకా చేశారు..

2 లో..


# సమీపిస్తున్న మినీ మేడారం జాతర



16లో..

తాడ్వాయి, ప్రభాతవార్త: భక్తులు కోరిన కోర్కెలు తీర్చే సమ్మక్క, సారలమ్మల దేవతల మినీ జాతర సమీపిస్తుంది. భక్తుల రద్దీ రోజు రోజుకూ వేల సంఖ్యలో పెరుగుతుంది. పొరుగు రాష్ట్రాల నుండి వాహనాల్లో తరలి వచ్చి మొక్కులు ఇస్తున్నారు. ఇంటిల్లపాది జాతరకు వచ్చి గతంలో మొక్కిన మొక్కులు చెల్లించేందుకు పిల్లలు, పె ద్దలు నిలువెత్తు బంగారం తీసుకొచ్చి తల్లులకు సమర్పిస్తున్నారు.

# మన్యంలో కల్తీ కాటు



2 లో..

**కల్తీ,నకిలీ వస్తువుల నిలువలపై అధికారులు ఎందుకు దృష్టిసారిండం లేదు..?**

**ప్రజారోగ్యంపై పట్టింపు లేని ఫుడ్ సేఫ్టీ అధికారులు**

**బ్రాండెడ్ లేబుళ్లతో నకిలీ, కల్తీ సరుకుల విక్రయాలపై తనిఖీలు శూన్యం...**

**సూపర్ మార్కెట్లు, కిరాణా షాపులే అక్రమాలకు అడ్డా..**

**ఏది నకిలీ... ఏది అసలో తెలియక మోసపోతున్న గిరిజనం**

ములుగు జిల్లా క్రైమ్, ప్రభాతవార్త : దసరా పండగ సందట్లో జిల్లా ప్రజలు ఆనందంగా ఉంటే కొందరు దగాకోరులు జిల్లాలో కల్తీ, నకిలీ వస్తువుల విక్రయాలకు దసరా పండుగ సీజనే అదునుగా నాసిరకం వస్తువుల విక్రయాలకు పెద్ద ఎత్తున నిలువలు సమకూర్చుకున్నారు. నిరక్ష్యరాసులైన ఆదివాసీలు గిరిజనులు ఎక్కువగా ఉన్న ములుగు జిల్లా మారుమూల ఏజెన్సీ ప్రాంతాలు మొదలుకొని జిల్లా కేంద్రం వరకు నకిలీ వస్తువులు, కల్తీ సరుకులతో అక్రమ వ్యాపారం ములుగు జిల్లాలో మూడు పూలు ఆరుకాయలుగా విరాజిల్లుతోంది.

## సమీపిస్తున్న మినీ మేడారం జాతర..!

మొదటిపేజీ తరువాయి

గద్దెల ప్రాంతం చెట్ల కింద, ఐటిడిఏ క్యాంపు ఆవరణ, చిలకలగుట్ట, జంపన్నవాగు ఏరియాల్లో భక్తులు రద్దీగా ఉంటున్నారు. ఎ ండ తీవ్రత ఉన్నప్పటికీ జాతర పరసరాల్లో వంటా వార్పు చేస్తున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఆనవాయితీ ప్రకారంగా పూజారులు మినీ మేడారం నిర్వహిస్తున్నారు. భక్తుల ర ద్దీని బట్టి ఎండోమెంట్ అధికారులు భక్తుల రద్దీని బట్టి స్థానికంగా ఉండకపోవడ ఆ శాఖ నిర్లక్ష్యానికి నిలువెత్తున అద్దం పట్టినట్లువుతుంది.

**గుంతలు పడిన రోడ్లు మరమ్మతులు మరిచిన వైనం :**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జలగలంచ రోడ్డు పాడైపోయి పెద్ద వాహనాలను తాడ్వాయి నుండి మేడారం మీదుగా వెళుసక లారీల రద్దీతో మేడారంలోని అంతర్గత రోడ్లు గుంతలు పడ్డాయి. చిన్న వాహనాలు వెళ్లలేని పరిస్థితులున్నాయి. ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎదురుగా , నార్లాపురం ఊరవతల వెంగళాపురంలో సమీపంలో రోడ్డంతా పాడై గుంతలు పడి ధ్వసమైంది. హన్మకొండ నుండి పస్ర మీదుగా మేడారం వస్తున్నారు. పస్ర మీద నుండి వచ్చే సమయంలో నార్లాపురం, వెంగళాపురం మధ్యగల రోడ్లు బాగా ధ్వసమైనాయి. ఇదిలా ఉండగా, పస్ర నుండి తాడ్వాయి మధ్యలో జలగలంచ రోడ్డు పాడై ప్రమాదకరంగా ఉంది. అంతర్గత రోడ్ల మరమ్మతులను ఆర్అండ్‌బి అధికారులు మరిచిపోయారనే ఆరపణలు వస్తున్నాయి.

**అప్రమత్తంగా ఉండాలని సమీక్షలో హెచ్చరించిన మంత్రి :**

మినీ మేడారం సమీపిస్తుంది. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క , కలెక్టరన దివాకర్ టిఎస్‌లు హెచ్చరించారు. ఇప్పుడు చేపట్టబోయే పనులు మహా జాతరకు పని చేసే విధ:గా ఉండాలని ఆదేశించారు. ఆ విషాలు అక్కడే విని అక్కడే వ దిలేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులలో ఒకిరిద్దరికి వేటు పడితే అప్పుడు జాగ్రత్తగా విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా మినీ జాతరకు అధికారకులు సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ దివాకర్ టిఎన ఆదేశించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి పెట్టి రోడ్ల పనులు చేయించాలని భక్తులు, ప్రయాణికులు కోరుతున్నారు.






## రోహిణి హాస్పిటల్‌పై గందరగోళం

మొదటిపేజీ తరువాయి

**కొలతలతో మాకు సంబంధం లేదు -డియంఅండ్‌హెచ్‌వో -**



హాస్పిటల్ బిల్డింగ్‌కు కొలతలు ఎలా ఉన్నా పర్వాలేదని పేపర్ ఉంటే చాలని హన్మకొండ డియంఅండ్‌హెచ్‌వో లలితా దేవి అంటున్నారు. మేము ప్రతి హాస్పిటల్‌కు వెళ్లి కొలతలు చూసుకోమని దానికి వేరే డిపార్ట్‌మెంట్ ఉంటుందని వారు తెలిపారు.

**- రెన్యువల్ మాత్రం పాత ఎన్ఓసి ప్రకారమే చేశారు -**

రోహిణి ఆసుపత్రిని రెన్యువల్ చేసేటప్పుడు 2019డాక్యుమెంట్ జోడించి 2024లో రోహిణి ఆసుపత్రి డైరెక్టర్ పర్మిషన్ తీసుకుని అందరికి చెవిలో పూలు పెట్టారు. మాకు ఫైర్ ఆఫీసర్ ఓన్ఓసి ఇచ్చారు కాబట్టి మా విషయంలో తప్పేమి లేదని డియంఅండ్‌హెచ్ తెలియజేయగా నేను నా పరిధిలో ఎన్ఓసి ఇచ్చాను అని ఫైర్ అధికారి తెలిపారు. వీరు ఇద్దరు చేసిన తప్పులతో తప్పుడు నివేదికను కలెక్టర్‌కు సమర్పించినట్లు సమాచారం.

**- కొత్తగా కట్టిన బిల్డింగ్‌కు పెను ప్రమాదం పొంచి ఉంది -**

రోహిణి హాస్పిటల్‌లో కొత్తగా కట్టిన బిల్డింగ్‌కు పెను ప్రమాదం పొంచి ఉందని దీనివల్ల రోగులు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని పలు మార్లు వార్త దినపత్రిక మీడియా ద్వారా ప్రజలకు, అధికారులకు తెలియజేస్తూ వస్తుంది. కానీ అధికారులు మాత్రం మామూళ్లు తీసుకొని యాజమాన్యంకు వత్తాసు పలకడం అస్యాస్పదంగా ఉందని జిల్లా ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ రోహిణి హాస్పిటల్‌పై సరైన సమాచారం తీసుకొని కఠిన చర్యలు తీసుకోవాలని నగర వాసులు కోరుకుంటున్నారు.

## ప్రపంచమంతా ఇజ్రాయిల్ దాడులను ప్రతిఘటించాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్**



వేములవాడ, ప్రభాతవార్త.

అమెరికా అండతో పాలస్తీనా గాజా లేబనాన్‌పై ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న ప్రపంచమంతా ప్రతిఘటించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ కోరారు. సోమవారం వేములవాడ నంది కమాన్ వద్ద సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్లకార్డులు, సిజిఎం జెండా చేతబూని నిరసన తెలిపారు. యుద్ధం వద్దు శాంతి ముద్దు అమెరికన్ సామ్రాజ్యవాదం నశించాలంటూ ఈ సందర్భంగా నినాదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా ప్రోద్బలంతో ఇజ్రాయిల్ వైమానిక దాడులు కొనసాగిస్తుందని, సుమారు 50వేల మంది అమాయక పాలస్తీనియులను ఇజ్రాయిల్ పొట్టనబెట్టుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐక్య రాజ్య సమితి ఆదేశాలను ఇజ్రాయిల్ బేఖాతరు చేస్తూ దాడులను చేస్తుందని, దేశ ప్రధాని అమెరికాతో జూనియర్ భాగస్వామిగా వ్యవహరిస్తోందని, దేశ అలీన విధానానికి మోడీ సర్కారు ద్రోహం చేస్తుందని అన్నారు. సిపిఎం ప్రపంచ శాంతిని కోరుకుంటుందని చెప్పారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి.స్కైలాబ్ బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూషం రమేష్, ఎగమంటి ఎల్లారెడ్డి, జవ్వాజి విమల, ముక్తి కాంత్ అశోక్, ఎరవెల్లి నాగరాజు, కోడం రమణ, మల్లారపు అరుణ్ కుమార్, సూరం పద్మ, గురిజాల శ్రీధర్, మల్లారపు ప్రశాంత్, శ్రీరాం సదానందం, అన్నల్దాస్ గణేష్, పోచమల్లు, మనోజ్, బింగి సంపత్ తదితరులున్నారు.

## ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేసేందుకు పక్కా కార్యాచరణతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలు, కార్పొరేషన్ పరిధిలో మనకు వచ్చిన ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, దరఖాస్తుదారులను నేరుగా లేదా ఫోన్ ద్వారా సంప్రదించి అవసరమైన సమాచారం సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# మన్యంలో కల్తీ కాటు

మొదటిపేజీ తరువాయి

కల్తీ, నకిలీ వస్తువులు నియంత్రణను కట్టడి చేసే అధికారులు కార్యాలయాలలో కాలక్షేపం చేస్తున్నారని ఆరోపణలు గుప్పమంటున్నాయి. గ్రామీణ ప్రాంత, మారుమూల గిరిజన వాసులను కల్తీ నూనెలు బ్రాండెడ్ పేరుతో నకిలీ వస్తువులు, అసలు పేరుతో ఉన్న నకిలీ నిత్యావసరాలు ఏజెన్సీ ప్రాంతంలో బెంబేలెత్తిస్తున్న సంబంధిత శాఖ అధికారులు నిద్రమత్తు వీడడం లేదు. అసలు వస్తువేదో నకిలీ వస్తువేదో గుర్తించలేని పరిస్థితి ఏజెన్సీ ప్రాంతంలో నెలకొంది.

**మన్యంలో మాటేసిన నకిలీలపై చర్యలు శూన్యం...**

బ్రాండెడ్ కంపెనీల పేరుతో బడా మోసానికి కొందరు వ్యాపారులు సూపర్ మార్కెట్ల పేరుతో మార్కెట్లో మాయాజాలం చేస్తున్నారు. ములుగు, పసర, మేడారం, ఏటూరునాగారం, మంగపేట, వాజేడు వెంకటాపురం వంటి ఏజెన్సీ ప్రాంతంలో వంటనూనెల నుండి నాసిరకం సరుకుల వరకు కల్తీ విక్రయాలే జోరుగా సాగుతున్నాయి. వ్యాపారులకు కాసుల వర్షం కల్తీ వల్ల సమకూరుతుంది. పైకి బ్రాండెడ్ కంపెనీల పేరుతో ఉన్నా లోపల మాత్రం అంతా నకిలీవే అన్న విషయం తెలుసుకోలేక ప్రజలు సతమతమవుతున్నారు. ఉదయం లేవగానే తాగే టీ పౌడర్ మొదలుకొని హెయిర్ ఆయిల్స్, వంట నూనెలు, హోటల్లో భోజనం అన్నీ ఇప్పుడు నకిలీవే అన్న వార్త దసరా పండగ పూట ప్రతి ఇంట్లోనూ దడ పుట్టిస్తోంది. ఏ మాత్రం అనుమానం రాకుండా బయలకు మాత్రం అంతా బ్రాండెడ్ అనేలా కేటుగాళ్లు నకిలీవి తయారుచేస్తున్నారు. మార్కెట్లో లభిస్తున్న బ్రాండెడ్ వస్తువుల పేర్లతో నకిలీవి మార్కెట్లోకి విడుదల చేస్తుండటంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు మోసపోవడమే కాకుండా, అనారోగ్యానికి గురవుతున్నారు. ములుగు జిల్లా కేంద్రం మొదలుకొని, ములుగు జిల్లా వ్యాప్తంగా, నకిలీ వస్తువుల వ్యాపారం జోరుగా సాగుతున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పప్పు దినుసుల నుంచి వంట నూనెల వరకు కాదేది కల్తీకి అనర్హం అన్నట్లు కల్తీ వ్యాపారం ములుగు జిల్లాలో జోరుగా సాగుతోంది.

**కల్తీ, నకిలీ దందా.. అరికట్టేదుండా...?**

పర్యాటక ప్రాంతాలలో తినుబండారాల హోటళ్లలో ఎలాంటి పరిశుభ్రత, స్వచ్ఛత పాటించకపోవడంతో వంటగదుల్లో దుర్గంధం ప్రతిచోట వెదజల్లుతూనే ఉంది. మారిన పరిస్థితులు, ఆహారపు అలవాట్లకు అనుగుణంగా ములుగు, పసర, ఏటూరునాగారం కేంద్రాలే కాకుండా వివిధ మండల కేంద్రాల్లో నూ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు దర్శనమిస్తుండగా అక్కడ కల్తీ సరుకులు రాజ్యమేలుతున్నాయి. రహదారుల వెంట రెస్టారెంట్లు, హోటళ్లలోనూ నాసిరకం పదార్థాలు, నాన్‌వెజ్ ఆహార పదార్థాలకు కార్న్ పౌడర్ కలిపి కల్తీ నూనెలో వేయించి, అలంకార ప్రాయంగా ఆకట్టుకునేలా ప్రదర్శిస్తున్నారు.

**ప్రజా ఆరోగ్యంపై పట్టింపు లేని ఫుడ్ సేఫ్టీ అధికారులు..**

రెస్టారెంట్లు, చిన్న హోటళ్ల తోపుడు బండ్ల వరకు అన్నింటా కల్తీ సరుకులనే వండి వడ్డిస్తూ తమ వ్యాపారాన్ని జోరుగా సాగిస్తున్నారు. కల్తీ తినుబండారాలను సరుకులను అరికట్టాల్సిన ఫుడ్ సేఫ్టీ శాఖ అసలు జిల్లాలో ఉందా లేదా అన్నట్లు కొనసాగుతుంది. స్థానికంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు, తగినంత సిబ్బంది లేకపోవడంతో పర్యవేక్షణ కొరవడి అక్రమ వ్యాపారులు అదును చూసి ఇష్టారాజ్యంగా కల్తీ వ్యాపారం సాగిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు మండల కేంద్రాల్లోనూ ఎక్కడ చూసిన కల్తీ నూనెలతో తయారు చేసిన వస్తువుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఈ సంఘటనలపై తనిఖీలు చేపట్టేందుకు అధికారులు అందుబాటులో లేకపోవడంతో రెస్టారెంట్ల యజమానులు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కనీసం చిరు తినుబండారాలు కొనాలన్న కల్తీ లేనిదే కనిపించడం లేదు. ములుగు జిల్లాలో పలు హోటల్లలో హోటల్స్ యాజమాన్యం తమ స్వలాభం కోసం కల్తీ నూనెలు వినియోగిస్తున్నా సంబంధిత శాఖ అధికారుల చర్యలు శూన్యం అని ప్రజలు వాపోతున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు జిల్లాలో తనిఖీలతో బెంబేలెత్తించిన సందర్భాలు లేవు. తినుబండారాల హోటళ్లు, రెస్టారెంట్ల యజమానులతో కాసులకు కక్కుర్తిపడి భారీ ఎత్తున అవినీతికి పాల్పడుతూ తనిఖీలను చేపట్టకుండా అధికారులు మౌనంగా ఉన్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**సిబ్బంది కొరత వల్ల ఆహార పదార్థాల కల్తీ అరికట్టలేకపోతున్నామంటున్న అధికారుల మాటలో నిజం ఎంత..?**

సిబ్బంది కొరత వల్ల అక్రమ కల్తీ వ్యాపారం మూడుపువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతోందని అధికారుల నుంచి వినబడుతోంది. ఫుడ్ సేఫ్టీ విభాగంలో తగినంత సిబ్బంది లేకపోవడం వల్ల ఫిర్యాదులపై స్పందించేవారు లేకపోవడంతోనే ఈ కల్తీ పదార్థాలు, నకిలీ సరుకుల విక్రయం దందా జిల్లా వ్యాప్తంగా విస్తరించిందన్నది వాస్తవం. అక్రమార్కులు ఇష్టారీతిన కల్తీ పదార్థాలను ఇతర ప్రాంతాల నుండి తక్కువ ధరకు తెచ్చి, జిల్లాలో ఎక్కువ ధరకు అమ్ముతూ ప్రజారోగ్యంతో చెలగాటమాడుతూ.. కోట్ల రూపాయలు అక్రమంగా ఆర్జిస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి లక్షమంది జనాభాకు ఒక ఫుడ్ సేఫ్టీ అధికారి ఉండాల్సి ఉంటుందని సమాచారం. ఏది ఏమైనా అధికారుల నిర్లక్ష్యపూరిత ధోరణి వల్ల జిల్లాలో చెలరేగుతున్న కల్తీ, నకిలీ విక్రయాల కాటుకు ప్రజల ఆరోగ్యం ప్రమాదవుటంచున ఉందన్నది నగ్న సత్యం. ఈ అక్రమాలకు అడ్డుకట్ట పడాలంటే జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ముందడుగు వేయాల్సిందే.

# అంతు చిక్కని వ్యాధితో అనారోగ్యం పాలైన యువకుడు

**-పుట్టిన 11 నెలల నుండి మాయదారి జబ్బు బారిన పడిన బాలుడు**

**-రెక్కడితే కానీ డొక్కాడని కడుబీద కుటుంబం**

**-ప్రతి నెల ఈ బాలుడికి రక్తం ఎక్కించాల్సిందే**

**-అప్పన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న బాధిత కుటుంబం**

**-ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబం వేడుకోలు**

*నల్లబెల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

అంతుచిక్కని వ్యాధితో గత 17 సంవత్సరాలుగా ప్రతి నెల రక్తం ఎక్కించకుంటూ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఓ యువకుని దీనగాధ తల్లిదండ్రులు రోజు వారి కూలీలుగా జీవనం గడుపుతూ రెక్క ఆడితే కానీ డొక్కడని ఈ కుటుంబంలో పెద్ద వైద్యం చేయించుకునే స్తోమత లేక అప్పన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న వైనం వరంగల్ జిల్లా నల్లబెల్లి ఒడల కేంద్రంలో చోటుచేసుకుంది. బాధిత యువకుడి తల్లిదండ్రుల కథనం ప్రకారం నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన సామల లలిత రాజు దంపతుల కుమారుడు యువ పుట్టిన 11 నెలల నుండి తరచూ రక్తహీనత



కావడంతో ఎప్పటికప్పుడు వరంగల్ ఎంజిఎం ఆస్పత్రిలో చికిత్స చేయించేవారు. ఈ నేపథ్యంలో ఈ యువకుడికి ప్రత్యేక పరీక్షలు నిర్వహించడంతో 'సికిల్ సెల్ ఎనీమియా' అనే వ్యాధి ఉందని నిర్ధారించారు. ఈ వ్యాధి లక్షల్లో ఒకరికీ ఉంటుందని వైద్యులు తెలపడంతో పాటు ప్రతి నెల ఈ బాలుడికి సరిపడా రక్తమెక్కించాలని వైద్యులు సూచించారు. ఈ ప్రతి నెల రక్తమెక్కించాలని వైద్యులు సూచించారు. ఈ ప్రతి నెల రక్తమెక్కించే తంతు గత 17 సంవత్సరాలుగా కొనసాగుతంది. ఒకానొక సమయంలో ఈ యువకుడు అనారోగ్యం పాలైనప్పుడు ఎంజీఎం ఆస్పత్రిలో బాలుడు తల్లిదండ్రులు నెలల కొద్ది ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇలా సుమారు వందల సార్లు జరిగిందని భారతిని తల్లిదండ్రులు వాపోయారు. మరోపక్క రెక్కాడితే కానీ డొక్కాడని రోజు వారి కూలి పని చేసుకొని బ్రతికే మాలాంటి బీద కుటుంబంలో పుట్టడం ఈ బాలుడి శాపమా అని తల్లిదండ్రులు కన్నీటి పర్యాంతమయ్యారు. తమకున్న ఏకైక కుమారుడు ఇలా అంతుచిక్కని జబ్బుతో అనారోగ్యం పాలనడం తీవ్ర మనస్థాపానికి గురి చేస్తుందని బాధిత యువకుడు తల్లిదండ్రులు ప్రభాతవార్తకు మొరపెట్టుకున్నారు. ఈ వ్యాధికి శాశ్వత పరిష్కారం కావాలంటే రాష్ట్ర రాజధానం హైదరాబాద్ పట్టణంలోని నీలోఫార్ ప్రైవేట్ వైద్యశాలలో శాస్త్ర చికిత్స ద్వారా దొరుకుతుందని పలువురు వైద్యులు సూచించినట్లు బాధితుడి తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఈ శాస్త్ర చికిత్సకు అయ్యే ఖర్చు సుమారు 30 లక్షల నుండి 40 లక్షల రూపాయలు అవుతుందని తల్లిదండ్రులు వాపోయారు. ఇంతటి ఖరీదైన వైద్యం చేయించే స్తోమత లేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ కాలం వెళ్లబుచ్చుతున్నామని సామల యువ తల్లిదండ్రులు పేర్కొన్నారు.



ఇలా తరుచు అనారోగ్య పాలైనటవ్పటికి చిన్ననాటి నుండి విద్యపై ఇష్టంతో కష్ట పడి చదువుకుంటూ ఇప్పుడు ఇంటర్మీడి యట్ విద్యలు ఈ బాలుడు కొనసాగిన్నస్తున్నాడు. ఇలాంటి ఆర్థిక స్తోమత లేని కడు పేద కుటుంబంలో పుట్టిన యువకుడికి ఖరీదైన వైద్యాన్ని అందించి శాశ్వత పరిష్కారాన్ని కల్పించాలని కోరుతూ అప్పన్న హస్తం కోసం బాధిత యువకుడు తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ బాలుడికి శాస్త్ర చికిత్సతో కూడిన మెరుగైన వైద్యాన్ని అందించి అనారోగ్య సమస్య నుండి సంపూర్ణ ఆరోగ్య యువకుడిగా వైద్యం చేయించాలని ఈ యువకుడి తల్లిదండ్రులు, గ్రామస్తులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఏదేమైనప్పటికి ప్రజాసేవకు అంకితమైన కొన్ని స్వచ్ఛంద సంస్థలు అదేవిధంగా ఆర్థిక సహాయం అందించే దాతలు ముందుకు వచ్చి ఈ యువకుడి నూరేళ్ల జీవితాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రతి ఉద్యమకారునికి తగిన గుర్తింపునివ్వాలి

*నర్సంపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త*



తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసిన ప్రతి ఉద్యమకారునికి ప్రభుత్వం తగిన గుర్తింపునిచ్చి ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల నేతృత్వంలో ఎమ్మెల్సీ ప్రొ.కోదండరామ్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఎమెల్సీ కోదండరామ్‌ను సన్మానించిన అనంతరం పలు వినతులను ఆయనకు అందజేశారు. ప్రతి ఉద్యమకారుడికి 250 చ.గజాల ఇంటి స్థలాన్ని, డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, నెలకి 25వేల పెన్షన్ సైకర్యం, ప్రభుత్వ గెజిట్‌తో గుర్తింపు కార్డులు అందించాలని, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నర్సంపేట నియోజకవర్గ నాయకులు దార్ల రమాదేవి, బైరి తిరుపతిరెడ్డి, కుంచారపు వెంకటరెడ్డి, మచ్చిక నర్సయ్య, పుట్టపాక కుమారస్వామి, రామసహాయం ఉపేందర్‌రెడ్డి, బోల్ల స్వామి, వల్లెపు శ్రీనివాస్, పులిగిల్ల యాదగిరి, మంద ప్రకాష్, కళ్యాణ రాముడు, రామగోని సుధాకర్, గాండ్లోజు భాస్కర్, దొంగల సురేష్, వీరసింగ్, దోనాల రవి, పల్నాటి సాంబయ్య, పెండ్యాల క్రిష్ణ, పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ ఒకరి మృతి

*చెన్నారావుపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతిచెందినట్లు ఎస్ఐ రాజేష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని సూరిపల్లి గ్రామానికి చెందిన కాయిత సతీష్(48) అనే వ్యక్తి ఈ నెల 5న తన ఇంటి ముందు జారిపడ్డాడన్నారు. వెంటనే వరంగల్‌లోని ఎంజీఎంలో చేర్పించారన్నారు. చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి సోమవారం మృతిచంఎదాడన్నారు. మృతుడి భార్య సరోజన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## ప్రజా సమస్యలపై లేబర్‌గా పనిచేస్తా :

**స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేషగిరిరావు**

*భీమదేవరపల్లి, అక్టోబర్ 07, ప్రభాతవార్త :*

ప్రజా సమస్యలపై లేబర్‌గా పనిచేస్తా అని స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేషగిరిరావు అన్నారు. సోమవారం రోజున మేజర్ గ్రామ పంచాయితీ ముల్కనూరులో ట్రస్మ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్స్ సమావేశం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రస్మా రాష్ట్ర సలహాదారుడు ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేషగిరిరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ట్రస్మ రాష్ట్ర స్థాయి నాయకుడిగా పనిచేసి 2500 ప్రైవేట్ పాఠశాలల్లో యాజమాన్యాలతో ఉద్యోగులతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగాలతో పాటు ఉపాధ్యాయులతో సత్సంబంధాలు ఉన్నాయని అన్నారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి వైదొలిగారని ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా ఖచ్చితంగా నిలబడి గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కాశిరెడ్డి ఆదిరెడ్డి కరీంనగర్ జిల్లా ట్రెజరర్ రంగు శ్రీనివాస్, హుస్నాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు కాయిత నారాయణరెడ్డి, బుర్ర రాజేందర్, సమ్మిరెడ్డి నరసింహారెడ్డి, దస్తరి ఉమామహేశ్వర రమేష్, మల్లేష్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General Public hereby informed that **GADDAM UPPLAIAH S/o. GADDAM BHEMAIAH** aged about 32 Years, Occ: Attender, R/o. Kazipet Jagir, Warangal has approached for obtaining loan from the Shriram Finance Ltd., Ameerpet Branch, Hyderabad., by put her documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections, Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within three days, failing which the loan amount shall be sanctioned to **GADDAM UPPLAIAH S/o. GADDAM BHEMAIAH** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open Plot No.18, in Sy.No.322/A admeasuring 366 Sq.Yds., Situated at Kazipet Jagir, Warangal and bounded as follows:- **BOUNDARIES FOR Plot No.18:** North: Plot of V. Rajaiah, South: 15' Road, East: 20' Road, West: Land of Others.

**R. VENKATESHWAR RAO**
**Advocate & Panal Advocate of Shriram Finance Ltd.**
5-3-29, Near Ramalayam Temple, Kukatpally, Hyderabad-72.
**Cell: 9391093566/8519985749**

## టియుసిఐలో ఐఎఫ్టియు విలీన పోస్టర్ ఆవిష్కరణ

*నర్సంపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

నర్సంపేట కేంద్రంలో టీయూసిఐలో ఐఎఫ్‌టియు విలీన సభకు ముద్రించిన గోడ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి అడ్డూరి రాజు మాట్లాడుతూ నెల 20న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10గంటలకు జరుగు టియుసిఐలోకి, ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చేయాలని, 14 రాష్ట్రాల్లో సంఘటిత అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న టియుసిఐలో, ఐఎఫ్టిఇయుని విలీనం చేసి, కార్మికుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా కార్మిక వర్గంపై దాడి తీవ్రమవుతున్న తరుణంలో, ఈ దాడిని, ఎదుర్కొనేందుకు దేశంలో ఒక బలమైనటువంటి కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని కార్మిక హక్కుల కోసం బలమైనటువంటి ఉద్యమాలను నిర్వహించి కార్మికులకు అండగా నిలవాలని మోడి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికులను కడు బానిసలు చేసే ఈ లేబర్ కోడ్‌ను అమలు చేయకుండా దేశవ్యాప్తంగా బలమైన ఉద్యమాలు చేసి కార్మిక హక్కులను కాపాడుకోవాలనే లక్ష్యంతో టియుసిఐలోకి ఐఎఫ్‌టియు విలీనం అని అన్నారు. ఈ విలీన సభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు కమిటీ నాయకులు రాజేందర్, మోతె వీరారెడ్డి, శ్యామ్, శేఖర్, రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి మైదం పాని, శంకర్, విఠల్, మనోహర్‌చారి తదితరులు పాల్గొన్నారు.




## నెక్కొండలో బిజెపి సభ్యత్వ నమోదు

*నెక్కొండ, అక్టోబర్ 7, ప్రభాతవార్త*



నెక్కొండ పట్టణంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అద్యక్షులు ఎడ్ల అశోక్‌రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఇంటింటా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణానికి చెందిన పలువురు వ్యాపారస్తులు, మాజీ ఉద్యోగస్తులు, వివిధ సంఘాల ప్రతినిధులు భారతీయ జనతా పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవడం జరిగింది. భారతదేశ సౌర్వభౌమత్వాన్ని కాపాడడానికి, భారతదేశ ఔన్నత్యాన్ని కాపాడడానికి సబ్కా సాత్ సబ్కా వికాస్, వికసిత్ భారత్ అనే నినాదంతో ముందుకు పోతున్న మన భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ అంకితభావానికి ఆకర్షితులమై భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం తీసుకోవడం జరిగిందని పలువురు చెప్తున్నారని ఎడ్ల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కంటెస్టెడ్ శాసన సభ అభ్యర్థి డా.కంభంపాటి పుల్లా రావు, ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు అంబాల రాంగోపాల్‌గౌడ్, ఓబీసీ మోర్చా ప్రధాన కారన్యదర్శి పంజాల రామ్‌గౌడ్, సీనియర్ నాయకులు శ్రీరంగం శ్రీనివాస్, తాళ్లూరి లక్ష్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి రాపాక సందీప్, మండల ఉపాధ్యక్షులు మాచర్ల రాజేందర్, బండారుపల్లి చెంచారావు, గొల్కొండ వెంకన్న, ఉల్లంగుల రాజు, పసుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బరువు తక్కువ ఉన్న పిల్లలకు సరైన పోషకాలందించాలి

**-ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ గీత**

**-ఇబ్రహీంపల్లిలో వైద్య ఆరోగ్య పరీక్షలు**

*కాటారం, అక్టోబర్ 7, (ప్రభాతవార్త)*



బరువు తక్కువగా ఉన్న పిల్లలకు సరియైన పోషకాలు అందించాలని ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ గీత అన్నారు. సోమవారం కాటారం మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామంలో స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక ఆదేశాల మేరకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గ్రామంలో జ్వర సర్వేను నిర్వహించి డ్రైడే పట్ల అవగాహన కల్పించారు. గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌ను ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ గీత, వైద్య సిబ్బంది సందర్శించి బరువు తక్కువగా ఉన్న పిల్లలను పరిశీలించి పిల్లలకు సరియైన పోషకాహారాలు అందించాలని తెలియజేశారు. ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, కలరా, టైఫాయిడ్ లాంటి వ్యాధులు రాకుండా ఉండాలంటే ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే సాధ్యమవుతుందని అన్నారు. కావున ప్రజలు అప్రమత్తతో ఉండి ప్రతి మంగళ, శుక్రవారాలు డ్రైడే పాటించాలని సూచించారు. ఇంట్లో ప్లాస్టిక్ కవర్లు, కొబ్బరిబొండాలు, పాత చెత్త సామాన్లు లేకుండా చూసుకోవాలన్నారు. ఇంటి చుట్టూరా నీటిగుంటలు లేకుండా చూసుకోవాలని, మురికి నీటిగుంటలు ఉన్నట్లయితే వాటిని వెంటనే పూడ్చి వేయాలన్నారు. జ్వరమని తెలియగానే ఆరోగ్య కార్యకర్తలను గాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గాని సందర్శించాలని, జ్వరానికి సంబంధించిన రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జ్వరాలకు సంబంధించిన అన్ని రక్త పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేయబడుతాయని, కావున ప్రజలు ఇట్టి సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ గీత, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, ఏఎన్‌ఎం సరళ, ఆశా కార్యకర్తలు లక్ష్మీ, శారధ, అంగన్‌వాడీ టీచర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రుల సందర్భంగా వైద్య శిబిరం

*గణపురం, అక్టోబర్ 7, (ప్రభాతవార్త)*



దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండప ఆవరణలో చక్రవర్తి హాస్పిటల్స్ హనుమకొండ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ సింధు భార్గవి, డాక్టర్ చైతన్య హస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. శిబిరంలో డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ సింధు భార్గవి, డాక్టర్ చైతన్య, హస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. శిబిరంలో 300మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా హస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..గణపురం పట్టణ ప్రజలకు చక్రవర్తి హస్పిటల్‌లో ఉచిత ఓపి 50శాతం పరీక్షలపై రాయితీ ఇస్తామని అన్నారు. అనంతరం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో వైద్యుల బృందాన్ని ఘనంగా సన్మానించారు.

## దుర్గామాత రూపంలో గణపేశ్వరుడు

*గణపురం, అక్టోబర్ 7, (ప్రభాతవార్త)*



దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకొని సోమవారం కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గణపేశ్వరుడిని దుర్గామాత రూపంలో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. ఈసందర్భంగా భక్తులు రుద్రాభిషేకంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు తీర్థప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు

*నర్సంపేట, అక్టోబర్ 7, (ప్రభాతవార్త)*



పట్టణంలోని శాంతినగర్‌లో పేకాట శిబిరంపై దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు స్థానిక సిఐ రమణమూర్తి తెలిపారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. శాంతినగర్‌లోని వీరసరపు కాంతమ్మ ఇంటి వద్ద కొంత మంది డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు ఎస్‌ఐ రవికుమార్, ట్రైనింగ్ ఎస్‌ఐ దిలీప్‌లు సిబ్బందిన నిర్వహించిన దాడుల్లో చెన్నారపు మహేందర్, నాతి సదానందం, రేకుల అనిల్, నాసు రాకేష్, కాట రమేష్, వీరసారపు కాంతమ్మలు ఉన్నట్లు తెలిపారు. వీరి వద్ద రూ.6440నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

*గణపురం, అక్టోబర్ 7, (ప్రభాతవార్త)*



మండలకేంద్రంలో సోమవారం బతుకమ్మ పండగ ఏర్పాట్లను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలతో గణపురం మండలకేంద్రంలో బతుకమ్మ ఆడే స్థలాన్ని, కొనసాగుతున్న పనులను వారు పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, కో-ఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా, అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఒరుగంటి కృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు మండ అశోక్, గ్రామ పంచాయతీ సిబ్బంది మార్క రమేష్, కర్క రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబీఎస్‌లో సీటు సాధించిన పుచ్చకాయల అక్షిత

*దుగ్గొండి, అక్టోబర్ 7, (ప్రభాతవార్త)*



మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన పుచ్చకాయల అక్షిత ఎంబిబిఎస్‌లో సీటు సాధించింది. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన 2024 నీట్ పరీక్షలో 512 ర్యాంకు వచ్చిందన్నారు. మహేశ్వర మెడికల్ కాలేజ్ పటాన్ చెరువు మెదక్‌లో ఎంబిబిఎస్‌లో సీటు వచ్చిందన్నారు. అక్షిత తండ్రి అశోక్ బిఎస్ఎఫ్‌లో పనిచేస్తున్నారన్నారు. అక్షితకు ఎంబిబిఎస్‌లో సీటు సాధించడంతో ఎంతో సంతోషంగా ఉందన్నారు. నిరుపేదలకు అందుబాటులో ఉండి వైద్యం అందేవిధంగా చేస్తామన్నారు.

## తిమ్మంపేటలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

*దుగ్గొండి, అక్టోబర్ 7, (ప్రభాతవార్త)*

మండలంలోని తిమ్మంపేట శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహాచండి అవతరణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారులు రాము, భరద్వాజ్ భక్తులు పాల్గొన్నారు.




**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## కుమారుని పుట్టినరోజున పుట్టిన ఊరి కోసం మహత్కార్యం

*మల్హర్‌రావు, అక్టోబర్ 7, (ప్రభాతవార్త)*



కాటారం సబ్ డివిజన్ పరిధిలో స్వయం కృషి సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని మల్హర్ మండలం రుద్రారం గ్రామ వాస్తవ్యులు మందోట సాయి శిరీష-తిరుపతి పటేల్ ప్రథమ పుత్రుడు సుహన్ పటేల్ పుట్టిన రోజు సందర్భంగా స్వయంకృషి స్వచ్ఛంధ సేవాసంస్థ కాటారం ఆధ్వర్యంలో రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలలో కుర్చీలు, పలకలు, స్వీట్లు, ఆట వస్తువులు, పండ్లు, బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా స్వయంకృషి సేవా సంస్థ ఫౌండర్ కొట్టె సతీష్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ కూడా తమ తమ బర్త్‌డే మరియు ఇతరేతర శుభకార్యాలకు వృధాగా డబ్బులు ఖర్చు పెట్టకుండా మీమీ పరిసరాలలో ఉన్న వృద్దులకు, పేద విద్యార్థులకు మరియు నిరాశ్రయులకు మీవంతుగా తోచిన సహాయం చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్వయంకృషి సభ్యులు పాల్గొన్నారు.

## కోటగుళ్లు దేవాలయానికి నూనె క్యాన్ల వితరణ

*గణపురం, అక్టోబర్ 7, (ప్రభాతవార్త)*



మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల దేవాలయానికి భూపాలపల్లి వాస్తవ్యులు మాజీ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ బుర్ర రమేష్ గౌడ్-సునీత దంపతులు రూ.6వేలతో నూనె క్యాన్లను అందజేశారు. సోమవారం పర్వదినం సందర్భంగా స్వామివారికి వారు రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆలయానికి నూనెను అందజేసిన రమేష్ గౌడ్-సునీత దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ ఉమా మహేశ్వర సేవా సమితి సభ్యుడి అకాల మృతి

*గణపురం, అక్టోబర్ 7, (ప్రభాతవార్త)*



ధర్మారావుపేట ఉమా మహేశ్వర సేవా సమితి సభ్యుడు గాజ రమేష్ సోమవారం అకాల మృతి చెందారు. రెండు రోజుల క్రితం అనారోగ్యంతో హన్మకొండలోని ప్రయివేట్ ఆసుపత్రికి వెళ్లిన ఆయన చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య సుమలత, కుమారుడు, కూతురు ఉన్నారు. రమేష్ అకాల మృతికి ఉమా మహేశ్వర సేవా సమితి ప్రగాఢ సంతాపాన్ని తెలిపింది, ధర్మారావుపేటలో విషాధఛాయలు అలుముకున్నాయి.

# అభివృద్ధి జరుగుతున్నా... ప్రతిపక్షాలకు కనపడటం లేదు..

**-18వేల కోట్లతో రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**-బతుకమ్మ పండుగ ముందే ఆడబిడ్డల కళ్లలో ఆనందం చూడాలనే చెక్కుల పంపిణి**



ప్రభాతవార్త- సుబేదారి:

బతుకమ్మ పండుగ ముందుగానే ఆడబిడ్డల కుటుంబాల్లో పండుగ చూడాలనే ముందుగానే చెక్కులను పంపిణి చేస్తున్నామని చేసిన అభివృద్ధి ప్రతిపక్షాలకు కనపడటం లేదు అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం కాజిపేట మండలానికి సంబంధించిన 29 మంది లబ్ధిదారులకు రూ.2903364ల కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం(ప్రజాభవన్)లో లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత చరిత్రలో నిలిచిపోయే విధంగా రైతులకు రూ. 18వేల కోట్లతో రుణమాఫీ చేసింది, ఇంకా రుణవిముక్తి కానీ రైతులకు కూడా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ చేసిందని అన్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా అని పలికిన నాయకుడు ఈ రోజు దొంగ మాటలు మాట్లాడుతున్నారు. ప్రజలే పక్కన పెట్టిన మమ్ముల్ని కాదు అన్నట్లు వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే పరమావదిగా ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసే ప్రతిపక్ష పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాలు వేల కోట్లు లక్షల కోట్లు అంటూ సోషల్‌మీడియాలలో వార్తలతో పత్రికలలో గాలిలో మేడలు కట్టిన మాదిరి చూపెట్టిన కూడా కాంగ్రెస్ పార్టీ ఆచరణలో పెట్టిందని అన్నారు. దూర దూశాలలో ఉంటూ కొన్ని చిన్న చిన్న యూట్యూబ్ ఛానల్‌లు ఏర్పాటు చేసుకొని ప్రభుత్వంపై నిందలు వేయడం పనిగా పెట్టుకున్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గత ప్రభుత్వ హయాంలో మిగిలిపోయిన సీఎం సహాయ నిధి చెక్కులను సైతం తీసుకు వచ్చి పంపిణి చేయడం జరుగుతుందన్నారు. క్యాంప్ కార్యాలయంకు వచ్చిన ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐదు మంది లబ్ధిదారులకు రూ.200500/ల విలువ గల సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులు కుటుంబాలకు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్, మామిండ్ల రాజు, సయ్యద్ విజయ రాజలి, ఏనుగు మానస రామ్‌ప్రసాద్, మాజీ కార్పొరేటర్ అబూబకర్, కుమారస్వామి, మంచు అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంఆర్వో భావ్‌సింగ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ బృతి వెంటనే చెల్లించాలి



ప్రభాతవార్త- బాలసముద్రం:

నిరుద్యోగ బృతి వెంటనే చెల్లించాలని కోరుతూ అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(ఏఐఎఫ్‌డివై) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వరంగల్ జిల్లా డీఆర్‌వోకి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు నిధులు నియమాకాలు పేరుతో బిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాల కాలంలో నిరుద్యోగులకు మొండి చేయి చూపిందని, ప్రతి నిరుద్యోగికి 3016 ఇస్తామని, నిరుద్యోగ బృతి క్రింద 1810 కోట్ల రూపాయలను విడుదల చేశామని గొప్పలు చెప్పిన తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు 35వేల ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకున్న బిఆర్‌ఎస్ ప్రభుత్వం యువతకు ఆడి ఆశలుగా మిగిలినవి నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని బిఆర్‌ఎస్ ప్రభుత్వము నవంబర్ 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఓడించారని ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చదువుకున్న విద్యార్థులకు యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల్లో అనేక ప్రకటనలు చేసిన సందర్భంగా యువతీ, యువకులకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీఉకొచ్చారని మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా జాబ్ కార్యలెండర్ విడుదల చేసి, ఉద్యోగ నియమకాలు చేపట్టడంతో పాటు నిరుద్యోగులకు నిరుద్యోగ బృతి 5వేలు చెల్లించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జక్క అశోక్, ఎర్ర రాజు, కుదుము రంజిత్, జెట్టి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు హింస రహిత సమాజం కోసం ఉద్యమించాలి



సంగెం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

సమాజంలో మహిళలు హింస రహిత సమాజం కోసం నిర్భయంగా ఉద్యమించినప్పుడే మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలు ఆగిపోతాయని జిల్లా సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ శ్రీమతి ఇందిరా తెలిపారు. సంగెం మండల పరిధిలోని గవిచర్ల గ్రామంలో వరంగల్ జిల్లా సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు, మహిళా ముఖ్య చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వోదయ యూత్ కోఆర్డినేటర్ ఇందిరా, యూత్ ప్రాజెక్టు మేనేజర్ కవిరాజు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలను రక్షించే ముఖ్య చట్టాలైన గృహ హింస, వరకట్న వేదింపులు, నిర్భయ్, లైంగిక వేదింపులు, పనిప్రదేశాలలో వేదింపులు, బహిరంగ ప్రదేశాలలో అత్యాచారాలు, హత్యలు, బృణ హత్యలు, మహిళల అక్రమ రవాణా పలు అంశాలపై వీటికి వర్తించే చట్టాలపై మహిళా సంఘాలపై ఇష్టాగోష్టి నిర్వహించారు. అనంతరం యూత్ కోఆర్డినేటర్ ఇందిరా మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళా ఒంటిరిగా నిర్భంగా స్వేచ్ఛగా తిరిగే పరిస్థితులు కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడుతుందని వివిధ రకాల ఇంటి పనులపై ఒంటరిగా బయటికి వెళ్లిన మహిళా ఇంటికి తిరిగి వస్తుందా లేదా..? అనే భయం కలుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని నూతన చట్టాలు అమలు చేస్తున్నా కూడా అవి కావడం లేదని మహిళలపై అఘాయిత్యాలు ఆగడం లేదని ఆమె తమ ఆందోళన వ్యక్తం చేశారు. చివరికి మహిళా రాజకీయ, ప్రజాప్రతినిధులపై కూడా పురుష ప్రజాప్రతినిధులు బహిరంగ సభల్లో మహిళా ప్రజాప్రతినిధుల మనోభావాలను దెబ్బతీసేవిధంగా వ్యంగ్య పదజాలంతో మాట్లాడటం పరిపాటిగా మారిపోయిందని ఆమె ఆవేదన చెందారు. ప్రజాస్వామ్య దేశంలో మహిళలపై ఇలాంటి ఆకృత్యాలను అరికట్టాలంటే ప్రతి మహిళా ఒక చైతన్యవంతురాలు కావాలని ప్రతి పురుషునుతో నిర్భయంగా మాట్లాడే దైర్యం కలిగి ఉండాలని తమ ఆత్మరక్షణ కోసం సరోదయ సంస్థ అండగా ఉంటుందని ప్రతి గ్రామంలో రక్షక కమిటీలను ఏర్పాటు చేస్తుందని దీంతో పాటు సమస్యల వలయంలో చిక్కుకున్న మహళలకు ఉచితంగా న్యాయ తాత్కాళిక ఆశ్రయం కల్పిస్తుందని వీటితో పాటు వృత్తి నైపుణ్య శిక్షణ ఇస్తూ జీవనోపాధి సహకారాన్ని అందించి మహిళలకు అండగా నిలిచి హింస రహిత సమాజ కోసం కృషి చేస్తుందని ఆమె తెలిపారు. సర్వోయ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ కవి రాజు మాట్లాడుతూ సమాజంలో మైనర్ బాలిక నుండి మొదలుకొని వృద్ధ మహిళ వరకు జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలంటే భారతదేశంలో అత్యంత కఠినపరమైన చట్టాలను తీసుకురావాలని కొన్ని అరబ్ దేశాల్లో అమల్లో ఉన్న చట్టాలను భారతదేశంలో కూడా అలాంటి కటినతరమైన చట్టాలను అమలు చేసినట్లయితే భారతదేశంలో మహిళలు స్వేచ్ఛగా తిరగగలుగుతారని కవి రాజు అభిప్రాయ పడ్డారు. ప్రతి మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉంటేనే వారిలో చైతన్యం వస్తుందని ప్రతి మహిళా ఒక శక్తి స్వరూపునిగా మారినప్పుడే హింస రహిత సమాజంగా మారుతుందని ఆయన మహిళల్లో ఉత్తేజాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హేమలత, సర్వోదయ సిబ్బంది వాణి, అత్తర్, మహబూబ్‌పాషా, శరత్‌కుమార్, ఎండి.పాష, సంధ్య, జ్యోతి, రజిత, మహిళా సంఘాల అధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## తృతీయ స్థానంలో నిలిచిన ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యాట్మెంటన్ జట్టు

ప్రభాతవార్త- సుబేదారి:



ఆదివారం రోజు కామారెడ్డిలో జరిగిన రాష్ట్ర స్థాయి జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ ఉమ్మడి వరంగల్ జిల్లా బాలబాలికల జట్లు తృతీయ స్థానంలో నిలిచాయి. ఈ జట్లకు ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ బీ.వీరన్నతో పాటు అసోసియేషన్ బాధ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వ్యాపారంలో అభివృద్ధిని సాధించాలని: ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త- సుబేదారి:



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్ లోటస్ కాలనీ, ఆర్ఆర్ గార్డెన్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన బేకరిని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డిలు ప్రారంభించారు. అనంతరం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తమ ఆహ్వానం మేరకు విచ్చేసిన ఎమ్మెల్యే వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ కార్పొరేటర్ నసీం, సహాన్, మొహమ్మద్, నసీర్, పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో బతుకమ్మ వేడుకలు

ప్రభాతవార్త- సుబేదారి:

హనుమకొండ జిల్లా టీఎన్‌జీవోస్ యూనియన్ అత్యవసర కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ అధ్యక్షతన కలెక్టరేట్లోని టీఎన్జీవోస్ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం ఐదు గంటల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో జరుగు బతుకమ్మ వేడుకల్లో మహిళా ఉద్యోగినులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అన్ని డిపార్ట్మెంట్ల మహిళా ఉద్యోగులు తమ తమ బతుకమ్మలతో రావలసిందిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి డా.ప్రవీణ్, జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికిల రాజేష్, కేంద్ర సంఘం నాయకులు శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత బిఆర్ఎస్,బిజెపిలకు లేదు

**కిసాన్ కాంగ్రేస్ పార్టీ జిల్లా కో ఆర్డినేటర్ రాజేందర్ గౌడ్**

**ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి**



**ములుగు, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** కాంగ్రేస్ పార్టీని విమర్శించే అర్హత బిఆర్ఎస్, బిజెపి లకు లేదని కిసాన్ కాంగ్రేస్ పార్టీ జిల్లా కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి అన్నారు. గత ఐదేండ్ల నుండి ఏ ఒక్క రైతుకు కూడా రైతు రుణమాఫీ చేయని బిఆర్ఎస్ మరియు బిజెపి పార్టీలు నేడు కాంగ్రేస్ పార్టీ గురించి మాట్లాడటం సిగ్గుచేటని వారన్నారు. లక్ష రూపాయల రుణమాఫీ కోసం ముక్కి మూలిగిన బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు ఎనిమిది నెలల్లో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన కాంగ్రేస్ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదమని వారు తెలిపారు. పిఎం కిసాన్ ద్వారా 2 వేల రూపాయలు ఇస్తున్నామని చెప్పే బిజెపి నాయకులు ఎంతమందికి పిఎం కిసానన పథకం అందుతుందో చెప్పాలని వారు అన్నారు. అదాని, అంబానీ లాంటి వాళ్లకు మాత్రం లక్షల కోట్ల రుణాలు మాఫీ చేయొచ్చా..., రైతులకు మాత్రం పంట రుణమాఫీ చేయరా.., అని వారు బిఆర్ఎస్, బిజెపి లను విమర్శించారు. గత పదిహేనేండ్ల క్రితమే మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు దేశం అంతటా రైతులకు రైతు రుణమాఫీ చేశామని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ జరుగుతుందని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉండి 2 వేల రూపాయలు కాక మీరు ఏం చేస్తున్నారో చెప్పాలని వారు బిజెపిని ప్రశ్నించారు. అటవీ హక్కుల చట్టం తెచ్చి పోడు రైతులకు పట్టాలు ఇచ్చింది కాంగ్రేస్ పార్టీ అని, రైతులకు అండగా నిలబడింది కాంగ్రేస్ పార్టీయే నని వారు తెలిపారు. కార్పోరేట్ రంగాన్ని పెంచి పోషిస్తూ అంబానీ, అదానీ లాంటి వారికి దేశాన్ని దోచి పెడుతూ 14 లక్షల కోట్ల ప్రభుత్వ బకాయిలను మాఫీ చేసి మరొక సారి అంబానీ, అదానీ లాంటి వారికి అండగా నిలిచిన బీజేపీ ప్రభుత్వం రైతులకు ఎందుకు పంట రుణమాఫీ చేయలేదని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు మొండి చేయి చూపిన వైనం బీజేపీ పార్టీది అని అన్నారు. కాంగ్రేస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ రైతులకు ఆనాడు వైఎస్ఆర్ ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసిన, నేడు రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీ చేసిన కాంగ్రేస్ పార్టీకి మాత్రమే చెల్లిందని అన్నారు. బీజేపీ పార్టీ కావాలని నల్ల చట్టాలు తెచ్చి రెండు నెలలు డిల్లీలో రైతులను ఎంత క్షోభ పెట్టిందో ప్రతి ఒక్కరికీ తెలుసునని, వీలు అయితే రైతులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా సహాయం చేయండని, అంతే కానీ సహాయం చేసే కాంగ్రేస్ పార్టీని అంటే మాత్రం ఊరుకునే ప్రసక్తి లేదని వారు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ గత పదేండ్లు అధికారంలో ఆండి అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు కూడా కనీస నష్టపరిహారం చూడా చెల్లించని వారు నేడు రైతుల గురించి రాస్తారోకోలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రజల కష్టాల్లో నిలబడని కేసిఆర్, కేటిఆర్, హరీష్ రావు మరియు కవితలు అక్రమ ఆస్తులు ఎలా కూడబెట్టాలో ఆలోచించారని, ఏనాడు రైతుల గురించి ఆలోచించిందని లేదని వారు విమర్శించారు. సీతక్క పోరాట ఫలితమే పోడు భూములకు పట్టాలు ఇస్తానని అసెంబ్లీ సాక్షిగా కేసిఆర్ చెప్పి మాట నిలుపుకోలేదని రాజేందర్ గౌడ్, బైరెడ్డి భగవాన్ రెడ్డి లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నూనేటి శ్యాం, జిల్లా కాంగ్రేస్ పార్టీ నాయకులు బాదం ప్రవీణ్, మండల అధ్యక్షులు వాకిటి రామకృష్ణారెడ్డి, కాంగ్రేష్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె జయపాల్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రసిడెంట్ నల్లెల భరత్ కుమార్, వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, ములుగు పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల బిక్షపతి, నాయకులు చక్రపు శ్రీనివాస్, పులుగుజ్జు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గుల వాగు పైన డ్యామ్ నిర్మిస్తే 20 గ్రామాలకు సాగునీరు అందే అవకాశం

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ.అమ్జద్ పాషా**

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్**

**ములుగు, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** ములుగు మండలం లోని కన్నాయిగూడెం గ్రామంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ. అంజద్ పాషా అధ్యక్షతన జరిగిన సిపిఐ గ్రామశాఖ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్నాయిగూడెం సిపిఐ గ్రామ శాఖను ఏర్పాటు చేసుకోవడం వల్ల పోరాటాలకు పూర్వ వైభవం వస్తుందని తెలిపారు. గతంలో అమ్జద్ పాషా ఆధ్వర్యంలో 95 శాతం పోడు సాగుదారులకు పోడు భూములకు పట్టాలు సాధించడం జరిగిందని అన్నారు. అదే పోరాట స్ఫూర్తితో మిగిలిన పోడు భూములకు సాగునీరు కోసం బొగ్గుల వాగుపైన డ్యామ్ నిర్మించినట్లయితే ఈ ప్రాంతంలో 20 గ్రామాల ప్రజల పంట పొలాలకు సాగునీరు అందుతుందని ఆయన తెలిపారు. అలాగే వాగు అవతల గ్రామాలకు సాగునీరు తో పాటు రహదారి ఏర్పడుతుందని అన్నారు. డ్యాం సాధించే వరకు సమరశీల ఉద్యమాలు నిర్వహించాలని కోరారు. అందుకు మన పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, అలాగే మన మంత్రివర్యులు డా. దనసరి అనసూయ (సీతక్క), సహకారం తీసుకొని సాధించుకోవాలని పిలుపునించ్చారు. అనంతరం గ్రామ శాఖను ఎన్నుకోవడం జరిగిందని



తెలిపారు. కార్యదర్శిగా వాసం రమేష్, సహాయ కార్యదర్శిగా ధనసరి సారంగపాణి, సభ్యులుగా పాయం నీలక్క, పాయం పాపయ్య, దబ్బకట్ల బాబు, దబ్బకట్ల రవి, యాట రఘు, యాట సహదేవ్‌లను ఎన్నుకోడం జరిగింది.

## వట్టం సమ్మక్కకు నివాళులర్పించిన మంత్రి సీతక్క

ములుగు, అక్టోబర్ 7, ప్రభాతవార్త :



తడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ తల్లి సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, సమ్మక్క దశదినకర్మకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క హాజరై చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల నాయకులు కాంగ్రేస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడిపై పాము కాటు

వెంకటాపురం అర్బన్,ప్రభాతవార్త:



యువకుడి కాలుపై పాము కాటువేసిన సంఘటన శనివారం వెంకటా పురం మండలం పాత్రపురం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలోకి వెళితే.. శనివారం ఉదయం పాత్రపురం గ్రామ శివారులో ఉన్న పొలం దగ్గరికి వెళ్లిన అల్లి రవీంద్ర కుడి కాలుపై పాము కాటువేసింది. వెంటనే రవీంద్ర గట్టిగా అరవడంతో పక్కనే ఉన్న బంధువులు వచ్చి పాము కరిచిన ప్రదేశానికి వచ్చి హాస్పిటల్‌లో డాక్టర్లు ఏం పాము కాటు వేసిందని అడుగుతారనే ఉద్దేశంతో కుటుంబ సభ్యులు కరిచిన ప్రదేశంలో కొంతసేపు పామును వెతికి, సంచిలో పెట్టి హాస్పిటల్‌కి తీసుకువెళ్లారు. దీంతో హాస్పిటల్ సిబ్బంది హవాక్కైయ్యారు. పామును చూసి విషపూరితమైన పాము అని వైద్యులు నిర్ధారించడంతో సరైన వైద్యం అందించడంతో రవీంద్ర ప్రణయపాయ స్థితి నుండి బయటపడ్డాడు.

# ములుగు వార్త

## సమస్యల సత్కార పరిష్కారానికి ప్రజావాణి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



**ములుగు జిల్లా, అక్టోబర్ 07, ప్రభాతవార్త :** ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 26 మంది దరఖాస్తు దారుల వద్ద నుండి అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి.సంపత్ రావులతో కలిసి స్వీకరించారు. అట్టి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 26 దరఖాస్తులు రాగా 13 భూ సమస్యలకు సంబంధించినవి, 2 ఉపాధి కల్పించుటకు, 3 లోన్లు మంజూరు కోరుతూ, 8 ఇతరములు వచ్చినవనివారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ షహాపైసుల్ హుస్సేని, డిఎండిసిఎస్ఓ రాంపతి, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, డిఈఓ పాణిని, సిపిఓ ప్రకాష్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వట్టం ఉపేందర్‌ను పరామర్శించిన నాగజ్యోతి

ములుగు, అక్టోబర్ 7, ప్రభాతవార్త :



తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ మాతృమూర్తి ఇటీవలే అనారోగ్యంతో స్వర్గస్థులైనారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జీ బడే నాగజ్యోతి కొత్తగూడెం మండల కేంద్రం గోపాలపురం గ్రామానికి చేరుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దశదిన కర్మకు హాజరైన బడే నాగజ్యోతి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జగదీష్, మండల పార్టీ అధ్యక్షులు వేణు, ఇర్ప సూరన్న, మాజీ ఎంపీటీసీ స్వప్న, లింగన్న, మాజీ సర్పంచ్ రజిత, రమేష్, ప్రశాంత్, గోపాలపురం మాజీ సర్పంచ్ పూనెం లక్ష్మీ నర్సు, వట్టం సంపత్, కల్తీ వీరయ్య, స్వరూప,తదితరులు పాల్గొన్నారు.

## ఏక కాలంలో రైతుల రూ.2 లక్షల రుణాలను మాఫీ చేయాలి

**చౌటుప్పల్, అక్టోబర్ 7 పభాతవార్త** వ్యవసాయ సాగు కోసం రైతులు తీసుకున్న రూ.2 లక్షల రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా ఏక కాలంలో మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్‌వై రాష్ట్ర నాయకులు ఉప్పు క్రిష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న రూ.2 లక్షల రుణ మాఫీ కనీసం 50 శాతం మంది రైతులకు కూడా లాభం చేకూరలేదన్నారు. ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం పాటుపడాలని లేని పక్షంలో రానున్న రోజుల్లో రైతుల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందన్నారు.

# సకాలంలో రుణం అందక సాగు ముందుకు సాగక



ఏటూరునాగారం రూరల్, అక్టోబర్ 07, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులు, గిరిజనేతరులు నెలల తరబడి కాకతీయ గ్రామీణ వికాస్ బ్యాంక్ చుట్టూతిరుగుతూ నానా అవస్తలు పడుతున్న అధికారులు బ్యాంక్ లోన్స్ ఇవ్వకుండా కొండాయి, దొడ్ల, మల్లెల, షాపల్లి, వెంకటాపురం, శివపురం, గోగుబల్లి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని బ్యాంకు నుండి రుణం పొందే రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీజన్‌లో విత్తనాలు పత్తి, మిర్చి, పల్లి పంటలు వేసుకోవడానికి అందుబాటులో డబ్బులు లేక బ్యాంక్ చుట్టూ తిరుతుంటే నెల 15 రోజులు, రెండు నెలలు తిప్పుకుంటూ వందలాది మంది బ్యాంకు వద్దకు వచ్చి తిరిగి పోతుంటే అధికారులు ఎదేచ్ఛగా లీవ్ పెడుతూ కాలక్షేపం చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. ప్రజలకు కష్టకాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి రుణమాఫీ రైతులకు సహాయంగా ఉందనుకుంటే ఇక్కడున్నటువంటి ఏటూరునాగారం ఏపీజీవిబీ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్, మేనేజర్ రైతుల సమయాన్ని వృధా చేస్తూ మీరు 15 రోజులకు రండి 20 రోజులకు రండి అంటూ కాలం గడుపుతున్నారని ఫీల్డ్ ఆఫీసర్ మాత్రం ఇష్టానుసారంగా గవర్నమెంట్ సమయాన్ని ప్రజల సమయాన్ని అతని ఇష్టానుసారంగా నడుస్తూ నేను చెప్పిందే వేదం అంటూ రైతులపై కన్నెర్ర చేస్తున్నాడని అతను పై అధికారులు ఎవరైనా విలేజిలలో నిజనిర్ధారణ కమిటీ వేసి గిరిజనుల, గిరిజనేతరులు పూర్తి సమాచారం తెలుసుకొని వీరిని వెంటనే విధుల నుండి తొలగించాలని తుడుం దెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ డిమాండ్ చేశారు. కొంత మంది రైతులు పండుగ వస్తుంది మాకు పిండి వంటలు లేవు విత్తనాలు లేవు పిల్లల బట్టలు లేవు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి లోను మాకు సరైన సమయంలో ఇస్తే మేము పండగ చేసుకుంటాము అని మొరపెట్టుకున్న కనికరించలేదని మేము వచ్చి అడిగితే ఫీల్డ్ ఆఫీసర్ లేదు. అంటూ వారం రోజుల నుండి నరక వేదన పడుతున్నామని తమ బాధలను వ్యక్తం చేశారు. ఫీల్డ్ ఆఫీసర్‌ని అడిగితే మేనేజర్ లేరు వారం తర్వాత రమ్మని సాకులు చెబుతున్నాడని మాకు ప్రభుత్వం ఇచ్చినటువంటి సహాయం ఎప్పుడు అందుతుంది అంటూ ప్రజలు వాపోతున్నారు. ఈ విషయంపై ప్రజలకు అందుబాటులో ఉండే ఆఫీసర్లను నియమించాలని కోరుచున్నారు. ప్రజలకు సేవ చేయలేని పనికిరాని ఆఫీసర్లను సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులను ప్రజలు కోరుతున్నారు.




## ప్రయాణికుడు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను భద్రంగా అప్పచెప్పిన ఆర్టీసి సెక్యూరిటీ సిబ్బంది

ప్రభాతవార్త- బాలసముద్రం:



హనుమకొండ బస్టాండ్‌లో సోమవారం పస్రా నివాసం ఎం.ప్రవీణ్ అను వ్యక్తి మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో పస్రాకు వెళ్లుటకు బస్ కోసం బస్టాండులో ఎదురుచూస్తూ రద్దీగా ఉన్న బస్సు ఎక్కే క్రమంలో తన యొక్క వీవోవై 36 సెల్ ఫోను క్రింద పడవేసుకున్నాడు. ఆ సెల్ ఫోను గమనించిన ఆర్టీసి సెక్యూరిటీ సిబ్బంది సెల్ ఫోను భద్రంగా ఉంచి సెల్ఫోను దారుడి ఆచూకి కోసం ప్రయత్నిస్తున్న సమయంలో సెల్ఫోన్ పొగొట్టుకున్న ప్రయాణికుడు తన సెల్ ఫోన్ నెంబర్‌కి ఫోన్ చేయగా ఆర్టీసి సెక్యూరిటీ సిబ్బంది మా వద్ద ఉంది. మీరు తగిన ఆధారాలతో వచ్చి తీసుకొని వెళ్లవచ్చు అని చెప్పడంతో వెంటనే ఆ ప్రయాణికుడు హనుమకొండ బస్టాండ్‌కి వచ్చి తన యొక్క ఆధార్ కార్డు చూపించడంతో సెక్యూరిటీ సిబ్బంది వెంటనే అతనికి అందజేశారు. పొగొట్టుకున్న సెల్‌ఫోను నిజాయితీగా అప్పజెప్పిన ఆర్టీసి సెక్యూరిటీ హెడ్ గార్డ్ బాసాని రవికి, కానిస్టేబుల్ ఎం. శ్యాములుకు ఆ ప్రయాణికుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మంగపేట మండలంలో బతుకమ్మ చీరల పంపిణీ

### పాల్గొన్న తహశీల్దార్ మల్లేశ్వర్‌రావు

### నిలిచిన చీరల పంపిణీ?




**మంగపేట అక్టోబర్7, ప్రభాతవార్త** మంగపేట మండలంలోని 25గ్రామ పంచాయతీల్లో ఉన్న 1179 వీఓ సంఘాల్లో ఉన్న 10,300మంది పొదుపు సంఘం మహిళలకు సోమవారం బతుకమ్మ చీరలను పంపినీ చేసినట్లు మంగపేట ఇంచార్జి తహశీల్దార్ మల్లేశ్వర్‌రావు, ఎంపీడిఓ భద్రు, ఏపీఎం అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. దసరా పండుగకు తెలంగాణాలో ప్రత్యేకత ఉంటుంది అయితే దసరా పండుగకు మహిళలకు గత ప్రభుత్వం చీరలు అందించాలని నిర్ణయించడంతో అప్పటి నుండి దసరాకు చీరల పంపిణీ కార్యక్రమం నడుస్తుంది. అయితే చీరలు నాణ్యత లేవని గొడవలు జరిగిన సందర్భాలూ ఉన్నాయి. అయితే తెలంగాణాలో ఈదసరాకు చీరల పంపిణీ ఉండని గతంలోనే ప్రభుత్వం ప్రకటించింది. మరి మంగపేట మండలంలో ఏవిదంగా చీరల పంపిణీని అధికారులు పంపిణీ చేశారు. అధికారులు హడావిడిగా మొదలు పెట్టిన చీరల పంపిణీ ఎంతో సేపు నడవ లేదని సమాచారం. ఈర్యక్రమాన్ని మొదలు పెట్టిన అధికారులు ఏదో సమాచారం రావడంతో చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిలిపి వేశారు. ఎందుకు చీరల పంపిణీనీ కార ్యక్రమాన్ని నిలిపివేశారో అధికారులు తెలుపలేదు. వాళ్ళకు కూడా తెలియని పరిస్థితి దీనితో అధికారుల్లో, అటు మహిళల్లో గంధర గోళ పరిస్థితి నెలకొంది. దీనిపై సంబందిత అధికారుల వివరణకు ప్రయత్నిస్తే ఎవరూ స్పందించ లేదు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త- బాలసముద్రం:



దేవిశరన్నవరాత్రి(దసరా) మహోత్సవ వేడుకలలో భాగంగా ఉదయం కుటుంబ సమేతంగా ప్రముఖ పుణ్య దివ్య క్షేత్రం శ్రీ భద్రకాళి అమ్మవారిని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి- నాయిని నీలిమరెడ్డి, కుమార్తె అల్లుడు గోదా విష్ణువర్ధన్‌రెడ్డిలు దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. నేడు ఐదవ రోజు రాజారాజేశ్వరి లలిత త్రిపుర సుందరి మాత అలంకరణలో అమ్మవారు భక్తులు దర్శనం ఇస్తున్నారు. భద్రకాళి యాగశాలలో భద్రకాళి లలిత మహాయాగం నిర్వహించారు. లోకాకళ్యాణర్థం నిర్వహిస్తున్న యాగ ఫలితం పశ్చిమ నియోజకవర్గ, రాష్ట్ర ప్రజలకు శుభం చేకూరాలని ఎమ్మెల్యే కోరారు.

**-వేయి స్థంబాల ఆలయంలో ప్రత్యేక పూజలు**

దేవిశరన్నవరాత్రి(దసరా) ఉత్సవాల్లో భాగంగా వేయి స్థంబాల ఆలయంలో శ్రీరుద్రేశ్వరస్వామికి కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి నీలిమ దంపతులు అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద మంత్రాలతో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు.

## 'వార్త' ఎఫెక్ట్

## పరకాలలో సెంట్రల్ లైటింగ్ మరమ్మత్ పనులు

పరకాల,ప్రభాతవార్త:




పరకాల పట్టణంలో సెంట్రల్ లైటింగ్ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని 'వార్తా' దిన పత్రికలో ప్రచురితం కావడంతో సంబందిత అధికారులు స్పందించారు. పరకాలలోని బస్టాండ్ సెంట్రల్‌లో ఉన్న సెంట్రల్ లైటింగ్, వెల్లంపల్లి రోడ్డు, హుజురాబాద్ రోడ్డు, పలు కూడళ్లలో సెంట్రల్ లైటింగ్ మరమ్మత్తు పనులు చేపట్టారు. దీంతో పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేశారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేలా చేసిన 'వార్త' దినపత్రికకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. వెంటనే స్పందించిన అధికారులకు కూడా దన్యవాదాలు తెలిపారు.




# కెపిఆర్ నగర్‌లో మహాచండీ హోమం

చౌటుప్పల్, అక్టోబర్ 7 పభాతవార్త



దేవి నవరాత్రోత్సవాల ఫలితాలను ప్రతి ఒక్కరికి కలగాలని పలువురు కోరారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 13వ వార్డులో గల కళ్లెం పెంటారెడ్డి కాలనీ అసోసియేషన్ ఆద్వర్యంలో కాలనీలో ఏర్పాటు చేసిన ప్రధమ దేవి నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న వేడుకల్లో సోమవారం దుర్గామాత మహాచండీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ప్రాతకాలంలో మండపం ముందు మహా చండీ హోమంను అర్చకులు బ్రహ్మాచారి, రాముల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. వేడుకల్లో కాలనీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి-రజిత, ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి -నాగలక్ష్మి, మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల విప్లవ్‌కుమార్-వాణి, కాలనీ వాసులు బొక్క యాదిరెడ్డి-రామనర్సమ్మ, వెలిగ రాజిరెడ్డి-మమత దంపతులు హోమం నిర్వహించారు. వేడుకల్లో దర్శనపు యాదయ్య, అవిశెట్టి లింగస్వామి, బొంగు వెంకటేశం, బొక్క విక్రమ్‌రెడ్డి, బొంగు ప్రసాద్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు సింగిరెడ్డి వెంకటనర్సింహారెడ్డి, సింగిరెడ్డి ప్రదీప్‌రెడ్డి, యాస శివకుమార్‌రెడ్డి, యాస మణిదీప్‌రెడ్డి, వెల్గ వరుణ్‌రెడ్డి, గంగారెడ్డి శ్రీవల్లిరెడ్డి, వెలిగ సౌమ్య, స్నేహలత, తదితరులు పాల్గొన్నారు.

## ఊరెళ్లే ప్రజానీకం అప్రమత్తంగా ఉండండి : ఎస్ఐ రమేష్

బీబీనగర్, అక్టోబర్ 7 పభాతవార్త

పండగ వేళ ఇళ్లకు తాలాలు వేసి సొంత ఊళ్లకు వెళ్తున్న ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని బీబీనగర్ ఎస్ఐ రమేష్ సూచించారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దసరా సెలవులకు సొంత ఊళ్లకు వెల్లే వారు తమ తమ ఇండ్లల్లో విలువైన వస్తువులు, నగదు పెట్టకూడదన్నారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా గుర్తు తెలియని వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే వారి వివరాలను వెంటనే తమకు తెలియపర్చాలన్నారు.

## ఉప్పొంగిన భీమునిపాదం జలపాతం

**గూడూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

మండలంలో కొన్ని ప్రాంతాల్లో సోమవారం మధ్యాహ్నం భారీగా కురిసిన వర్షాలకు సీతానాగారం శివారు కొమ్ములవంచ అటవీప్రాంతంలో ఉన్న భీమునిపాదం జలపాతం ఉప్పొంగి ఉధృతంగా జాలువారింది. దీంతో సీతానాగారం, కొమ్ములవంచ ప్రాంతాలకు చెందిన యువకులు భీమునిపాదం వద్దకు తరలివెళ్లి జలపాతం వద్ద కేరింతలు కొట్టారు. ఈ మధ్య వర్షాలు తగ్గుముఖం పట్టడంతో కొన్ని రోజులుగా భీమునిపాదం జలపాతం ఉధృతి కూడా పూర్తిగా తగ్గిపోయింది. దీంతో సందర్శకుల తాకిడి కూడా అంతగా లేకుండాపోయింది. మాములుగా జలపాతం నీళ్ల జాలువారినప్పటికీ సెలవు దినాల్లో సందర్శకులు కొందరు రావడం, సరదాగా ఆ ప్రాంతంలో గడిపి



వెళ్లడం జరుగుతోంది. కాగా సోమవారం భారీ వర్షం కారణంగా జలపాతానికి కూడా భారీగా వరదనీరు చేరి ఉప్పొంగింది.

## పిహెచ్‌సీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి..

### రేగొండ ప్రభుత్వ దావఖానలో సమస్యలే

### ఎక్స్ రే, ఈసీజీ, ల్యాబ్‌లు పనిచేయడం లేదు

### ప్రభుత్వ దావఖానను సందర్శించిన సిపిఐ మండల, జిల్లా నాయకులు

**రేగొండ, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

రేగొండ మండలకేంద్రంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి పెంట రవి జిల్లా వైద్యాధికారులను డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ జిల్లా నాయకులతో కలిసి మండలకేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్న రోగులను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారిని డాక్టర్ హిమాబిందుతో సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని అడిగారు. ఈసందర్భంగా పిసిఐ మండల కార్యదర్శి పెంట రవి మాట్లాడుతూ..ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కరువాయాయని సమస్యలను పరిష్కరించాల్సి న వైద్యాధికారిణీ నిర్లక్ష్యంగా మాట్లాడుతుందని ఆరోపించారు. రేగొండ ప్రాథమిక ఆసుపత్రిలో పని చేయాల్సి న సిబ్బంది గణపురం ప్రభుత్వ దావఖానలో పనిచేస్తున్నారని వైద్యాధికారిణి నిర్లక్ష్యంగా సమాధానం చెబుతుందని అన్నారు. ఎక్స్ రే మిషిన్, ఈసీజీ మిషన్ పనిచేయక నెలలు గడుస్తున్న ప్రభుత్వం గానీ, అధికారులు గానీ పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రతి రోజుల వందల మంది వచ్చే ఆసుపత్రిలో కనీసం తాగునీటి వసతి కూడా కల్పించలేని దౌర్భాగ్య స్థితిలో మన అధికారులు ఉన్నారని అన్నారు. టీబి పరీక్షలు, రక్త



నమూనాలను సేకరించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు నిర్వహించాలని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోని ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలని పెంట రవి డిమాండ్ చేశారు. అన్ని సమస్యలు పరిష్కరించి వైద్య సౌకర్యాలను పెంచాలన్నారు. నిర్లక్ష్యంగా పని చేస్తున్న వైద్యాధికారిణీపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా నాయకులు మామిడాల సమ్మిరెడ్డి, పైండ్ల శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఎక్స్ రే తీస్తా లేరు..

మండలంలోని జూబ్లీనగర్ గ్రామానికి చెందిన లక్ష్మీ ద్విచక్ర వాహనం పైనుండి పడిపోయి నడుము దగ్గర బలమైన దెబ్బ తాకడంతో ప్రభుత్వ దావఖానను సంప్రదించగా వైద్యాధికారిణి డాక్టర్ హిమబిందు ఇక్కడ ఎక్స్ రే లేదు. పరకాలకు పో అని రెండు నొప్పుల గోళీలు రాసి ఇచ్చిందని లక్ష్మీ ఆరోపించారు. ఆగోళి వేసుకోవడానికి దావఖానలో మంచినీటి సౌకర్యం కూడా లేదని లక్షలు ఖర్చుపెట్టి దావఖానలు నిర్మించి లక్షల జీతాలు ఇచ్చిన డాక్టర్లను నియమిస్తే ప్రజల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

### జర్నలిస్టులపై డాక్టర్ నిర్లక్ష్య ధోరణీ..!

రేగొండ మండల జర్నలిస్టులపై మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ హిమబిందు నిర్లక్ష్య పదజాలంతో అవమానపరిచారు. సోమవారం సిపిఐ పార్టీ జిల్లా, మండల నాయకులు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కనీస సౌకర్యాలు లేవని తెలుసుకొని జర్నలిస్టులతో కలిసి సందర్శించారు. దవఖానాలో ఎక్స్ రే, ఈసీజీ, ల్యాబ్ మిషన్లు సరిగా పనిచేయకపోవడం లేదని రోగులను ఎందుకు బయటకు పంపిస్తున్నారని డాక్టర్ హిమబిందును నిలదీసే క్రమంలో వార్త సేకరణకు వెళ్లిన విలేకరులను ఫోటోలు, వీడియోలు తీస్తారు. దీంతో డాక్టర్ హిమాబిందు ఆవేదనకు గురై విలేకరులను నాపర్మిషన్ లేనిది నాక్యాబిన్‌కు ఎందుకు వచ్చారని బయటకు వెళ్లిపొండి అని తమ అటెండర్‌తో డోర్‌లాక్ చేయించుకున్నారు. దీంతో ఆవేదనకు గురైన జర్నలిస్టులు అక్కడ నుండి వెళ్లిపోయారు. రాజ్యాంగంలో ఫోర్త్ ఎస్టేట్‌గా నిలిచిన జర్నలిస్టులను చదువుకున్న ఒక డాక్టర్ అవమానపరచడం సరియైన పద్ధతేనా అంటూ డాక్టర్‌ను నిలదిస్తున్నారు. ఇట్టి విషయంపై అధికారులు స్పందించి జర్నలిస్టులకు డాక్టర్ హిమబిందు క్షమాపణ చెప్పాలని రేగొండ జర్నలిస్టుల ఫోరం డిమాండ్ చేస్తున్నారు.





## అడల్ట్ లీడర్స్ మీట్‌ను ప్రారంభించిన సింగరేణి జీఎం




**భూపాలపల్లి, అక్టోబర్07, ప్రభాతవార్త**

భారత్ స్కాట్ అండ్ గైడ్స్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ అసోసియేషన్ ఆద్వర్యంలో అడల్ట్ లీడర్స్ మీట్‌ను సోమవారం భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీభ్‌హుస్సే న్ ప్రారంభించారు. పట్టణంలోని సింగరేణి పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా హాజరైన జీఎం మాట్లాడుతూ అడల్ట్ లీడర్స్ అందరూ వారి వారి గ్రూప్‌లలో నైపుణ్యం సంపాదించి తదుపరి విద్యార్థులకు ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వ్యాప్తంగా వివిధ ఏరియాల నుండి 52 మంది రోవర్స్ స్కాట్స్ లీడర్స్, స్కాట్స్ మాస్టర్‌లు, రేంజర్ టీం లీడర్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంకు డిస్ట్రిక్ ఆర్గనైజింగ్ కమీషనర్ వి వెంకటస్వామి, కమీషనర్ కే భాస్కర్, సాయినిరంజన్, భూపాలపల్లి ఏరియా రోవర్ స్కాట్ లీడర్ డి సంజీవరావు, సీనియర్ పర్స నల్ ఆఫీసర్ శ్రావన్‌కుమార్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

## ప్రజల ఫిర్యాదులు పునరావృతం కాకుండా పనిచేయాలి..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

### ప్రజాదివాస్‌లో బాధితుల నుండి 17ఫిర్యాదుల స్వీకరణ




**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి**

ప్రజల ఫిర్యాదులను పునరావృతం కాకుండా సమర్థవంతంగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా బాధితుల నుంచి 17ఫిర్యాదులను స్వీకరించి, ఆయా సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో ఎస్పీ మాట్లాడారు. చట్టపరిధిలోని సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని, ఫిర్యాదుదారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించాలని అన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న వివిధ ఫిటిషన్‌లపై తన కార్యాలయానికి రిపోర్ట్ పంపించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

## మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు

**భూపాలపల్లి, అక్టోబర్07, ప్రభాతవార్త**

సింగరేణి ఫ్యామిలీ డేను పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియాలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానం, రామప్ప కాలనీ, 1000 క్వార్టర్స్‌లో సేవా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను సీనియర్ పర్స నల్ ఆఫీసర్ శ్రావన్‌కుమార్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ఈనెల 9న జరిగే కార్యక్రమంలో బహుమతులను అందజేస్తారు. ఈ కార్యక్రమంలో సేవా కార్యదర్శి జి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## కమ్యూనిస్టు ఉద్యమంలో మోహన్‌రెడ్డి సేవలు అమోఘం

### సంతాప సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి

**గోవిందరావుపేట, ప్రభాతవార్త :**

పసర గ్రామానికి చెందిన మోహన్‌రెడ్డి చేసిన సేవలు కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి



కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం బద్దం మోహన్‌రెడ్డి సంతాప సభ గొంది రాజేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మృతికి సంతాపంగా ఒక నిమిషం మౌనం పాటించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సభకు ముఖ్య అతిధిగా సూడి కృష్ణారెడ్డి హాజరై మాట్లాడారు. మోహన్‌రెడ్డి తన జీవితకాలం కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితమై పనిచేశారని అన్నారు. పార్టీలో క్రియాశీల పాత్ర పోషించారని తెలిపారు. రైతాంగ ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బిరెడ్డి సాంబశివ, జిల్లా కమిటీ సభ్యులు పొద్దున చిట్టిబాటు, మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి, మండల కమిటీ సభ్యులు సోమ మల్లారెడ్డి, కోటి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బద్దం లింగారెడ్డి, గ్రామ కమిటీ సభ్యులు వల్లపు రాజు, పురుషోత్తంరెడ్డి, అంబాల మురళి, అంబాల పోషాలు, యానాల ధర్మారెడ్డి, క్యాతం సత్యనారాయణ, పిఎసిఎస్ డైరెక్టర్ సప్పిడి ఆదిరెడ్డి, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు మంచాల కవిత, శాఖ కార్యదర్శులు కందుల రాజేశ్వరి, శ్రీరామోజు సువర్ణ , సులోచన తదితరులు పాల్గొన్నారు.




## ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో సివిల్ పనులు త్వరగా పూర్తి చేయండి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**గ్రేటర్ వరంగల్‌లోని సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ల పరిశీలన**

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 07, ప్రభాతవార్త**

హన్మకొండలోని బాల సముద్రం ట్రాన్స్ఫర్ స్టేషన్‌లోని పెండింగ్‌లో ఉన్న సివిల్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని హన్మకొండలోని బాల సముద్రం, వరంగల్ పోతన నగర్ ప్రాంతాల్లో గల సెకండ్ (ద్వితీయ) ట్రాన్స్ఫర్ స్టేషన్లను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆటోలు సేకరించి తీసుకొచ్చ చెత్త ఎంత సమయంలో ట్రాన్స్ఫర్ స్టేషన్‌కి చేరుతుందని, ఇక్కడి నుంచి రాంపూర్ డంప్ యార్డుకి చెత్త తరలింపునకు ఎంత సమయం పడుతుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

బాలసముద్రం వెహికల్ షెడ్‌లో గల సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న అంతర్గత రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలని అన్నారు. పోతననగర్ నుంచి రాంపూర్‌కు చెత్త తరలింపు ప్రక్రియ వేగంగా జరిగేలా చూడాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డ, డా.రాజేష్, డిఈ సారంగం, ఏఈ సంతోష్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ అనిల్, గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించడంలో నిర్లక్ష్యం తగదు

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

ప్రజావాణి ఫిర్యాదులను సంబంధిత అధికారులు పరిష్కరించడంలో నిర్లక్ష్యం తగదని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో ఇంజనీరింగ్ 17, హెల్త్ అండ్ శానిటేషన్ 9, ప్రాపర్టీ టాక్స్ రెవెన్యూ 8, టౌన్‌ప్లానింగ్ 33, ఎలక్ట్రికల్ 1, హార్టికల్చర్ 2 మొత్తం 70 ఫిర్యాదులుగా సంబంధిత అధికారులు వెల్లడించారు. అనంతరం కమిషనర్ మాట్లడుతూ టౌన్‌ప్లానింగ్ శానిటేషన్ ఇంజనీరింగ్ విభాగాల్లో గ్రీవెన్స్ పెండింగ్ అధిక సంఖ్యలో ఉన్నాయని, వచ్చే గ్రీవెన్స్ లోగా 80 శాతం దరఖాస్తులు పరిష్కారం కావాలని కమిషనర్ సూచించారు. అలాగే వచ్చిన ఫిర్యాదులే మళ్లీ వస్తున్నాయని, ముఖ్యంగా టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన ఫిర్యాదులు సకాలంలో పరిష్కారం కావడం లేదని ఇందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యలను త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, బయాలజిస్టు మాధవరెడ్డి హెచ్ఓ రమేష్, డిఎఫ్ఓ శంకర్ లింగం, టిపిఆర్ఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులందరితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన సాయంత్రం 4గంటలకు ఎల్‌బీ స్టేడియంలో డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు అందచేత కార్యక్రమం ఉన్నందున జిల్లా నుంచి 220మంది అభ్యర్థులను, 9న ఉదయం 9గంటలకు ఐదుబస్సులలో తరలిస్తున్నట్లు వివరించారు. ఇందుకోసం ఐడీ కార్డుల జారీ, లైజనింగ్ అధికారుల నియామకం, భోజనం, వసతి, ఫ్లెక్సీ ఐదుగురు వైద్యులు, ఇతర ఏర్పాట్లకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత డీఈవో, డీపీఓ పోలీసు, డీసీఎస్ఓ, డీఎంసీఎస్, డీఎంహెచ్ఓలను ఆదేశించారు. సీఎం ప్రజావాణి, జిల్లాస్థాయిలోపెండింగ్‌లో ప్రజావాణి ఆర్జీలను వచ్చేవారంలోగా పరిష్కరించాలని సూచించారు. అలాగే మరో మూడునెలల్లో ఈ ఆఫీసు ఫైలింగ్ ప్రారంభం కానున్నందున ఆయా శాఖల జూనియర్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్‌లకు శిక్షణను త్వరగా పూర్తిచేయాలన్నారు. అదేవిధంగా ఈనెల మూడవ వారంలో కేరళ నుంచి జిల్లాలోని 20గ్రామాల సందర్శనకు జాతీయ బృందం రానుందని, గ్రామీణాభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించనుందని, అందుకు సంబంధించి పెన్షన్ ఉపాధిహామీ పనులనుపూర్తి చేయాలని, రికార్డులను, రిజిస్టర్‌లను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత డీపీవో, డీఆర్‌డీవో అధికారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జనగామ ఆర్డీవో కొమురయ్య, జడ్పీ సీఈవో సరిత, డీఆర్‌డీఓ వసంత, డీఈవో రాము, డీపీవో స్వరూప, డీఏవో రామారావు నాయక్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధశాఖల సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డిఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులకు రేపు సిఎం నియామక పత్రాల అందజేత

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి**

డిఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులకు ఈనెల 9న(రేపు) హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేయనున్నట్లు అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో డిఎస్సీలో ఎంపికైన అభ్యర్థులను హైదరాబాద్ తరలించడానికి బస్సుల ఏర్పాట్లు తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..జిల్లా నుండి 220మంది అభ్యర్థులు డిఎస్సీకి ఎంపికయ్యారని వారిని హైదరాబద్ తరలించడానికి 5బస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి బస్సుకు లైజన్ అధికారులుగా ఎంఈఓ, పోలీస్ కానిస్టేబుల్‌ను పంపాలని సూచించారు. ప్రతి బస్సుకు సీరియల్ నెంబర్ కేటాయించి ఉపాధ్యాయులకు ఆనెంబర్లను తెలియజేయాలని అన్నారు. ఉదయమే బయలుదేరాల్సి ఉన్నందున మార్గమధ్యలో అల్పాహారం, భోజన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అభ్యర్థులకు ముందస్తుగా సమాచారాన్ని అందించి 9వ తేదీన నిర్ణీత సమయంలోగా బస్సులు బయలు దేరే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, డిఈఓ రాజేందర్, డిఆర్డీఓ అవినాష్, ఆర్డీఓ మంగిలాల్, కలెక్టరేట్ ఏఓ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## పనులను పర్యవేక్షిస్తున్న స్పెషల్ అధికారి

**నడికూడ,ప్రభాతవార్త:**

నడికూడ మండల కేంద్రంలో స్పెషల్ అధికారి చేతన్‌రెడ్డి గ్రామంలో చేసిన పారిశుద్య పనులను,వీదిలైట్లు వెలుగుతున్నాయా లేదా అని పలు వీదుల్లో తిరిగి పర్యవేక్షించారు.గ్రామంలో సిబ్బంది చేస్తున్న పనులను ఎప్పటికపుడు పరిశీలించాలని గ్రామ కార్యదర్శికి తెలిపారు.పారిశుద్యంపై నిర్లక్ష్యం చేయవద్దని పేర్కొన్నారు.ఆయనతో పాటు గ్రామ కార్యదర్శి సందీప్ ఉన్నారు.




## రాజనీతిశాస్త్ర విభాగంలో మంజీ మురావత్‌కు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 7 ప్రభాతవార్త :**

కేయూ రాజనీతి శాస్త్ర విభాగ పరిశోధకుడు మంజీ మురావత్‌కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహాచారి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ మంజీ మురావత్ 'ట్రైబల్ డెవలప్‌మెంట్ ఇన్ తెలంగాణ స్టేట్ ఎ స్టడీ ఆన్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ పాలసిస్ అండ్ ప్రోగ్రామ్స్ ఇన్ అసిఫాబాద్ డివిజన్ అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య జి.వీరన్న పర్యవేక్షణలో పూర్తి చేసినట్లు లోఖ్యతండా, వేలూరు మండలం హన్మకొండ జిల్లాకు చెందిన డాక్టర్ మంజీ మురావత్ ప్రస్తుతం అసిఫాబాద్ జిల్లా తిర్యానిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులుగా పని చేస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ మంజీ మురావత్‌ను అభినందించారు.

# రేవంత్ సర్కార్‌లో కబ్జాలకు చోటులేదు

**- హైడ్రాను మారుమూల ప్రాంతాలకు తేవాలి**

**-డీసీసీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
డైనమిక్ లీడర్ సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌లో కబ్జాలకు చోటులేదని డీసీసీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ హైడ్రాను తీసుకవచ్చి హైదరాబాద్‌లోని అక్రమార్కుల గుండెల్లో రైళ్లుపరుగెత్తేలా చేస్తున్న దమ్మున్న లీడర్ సీఎం రేవంత్‌రెడ్డి అని, ప్రజలకు సుస్థిరమైన సుపరిపాలన అందించాలంటే కొన్ని సాహసోపేతమైన నిర్ణయాలను తీసుకోక తప్పదని, అలాంటి నిర్ణయమే హైడ్రా అని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ మహానగరంలో చినుకుపడితే వరద రోడ్లపైకి రావడంతో ప్రజలు అనేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్‌లో పరిస్థితి వర్షాకాలంలో వరదల సమస్య వేసవికాలం తాగునీటి సమస్యలు రోజురోజుకు అధికం కావడానికి ప్రధాన కారణం హైదరాబాద్ చుట్టూ ఉన్న చెరువులు, వాటి అనుసంధానంగా ఉన్న నాళాలను పూర్తిగా కబ్జాచేసి నీరుపోకుండా చేయడంతో వరదలు వచ్చినప్పుడు నీరు ఎటుపోవాలో తెలియక రోడ్లపైకి చేరడంతో ప్రజలు కష్టాలతోపాటు ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాంటి సమయంలోనే సీఎం రేవంత్‌రెడ్డి హైడ్రాను తీసుకవచ్చి నాళాలపై చెరువులలో అక్రమ కట్టడాలను పూర్తిస్థాయిలో తొలగిస్తూ ఉండటం హర్షించదగిన విషయమన్నారు. హైడ్రా హైదరాబాద్‌లోనే కాకుండా జిల్లాలను, మండలాలకు, గ్రామాలకు తీసుకవచ్చి అక్రమ నిర్మాణాలను తొలగించి చెరువులను, నాళాలను కబ్జాకోరుల నుంచి విముక్తి చేయాలని, చెరువులను, నాళాలను కబ్జాలుచేసి ప్లాట్లుగా విడదీసి భూ బకాసురులు కొంతమంది పేదలకు అంటగట్టి సొమ్ము చేసుకున్నారన్నారు. దీనివలన కొంతమంది పేదలకు ఇబ్బందులు గురవుతున్న మాట వాస్తవమైనప్పటికీ కొన్ని మంచి పనులు జరగాలంటే కొన్ని ఇబ్బందులు ఎదురవ్వడం సహజమేనన్నారు. ఈవిషయమై సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించి వారికి డబుల్‌బెడ్‌రూం



ఇండ్లు మంజూరు చేస్తానని మాట ఇవ్వడం అంటే పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అన్యాయం చేయదని, ప్రతీ మూసీ నాళాల నిర్వాసితులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ ప్రభుత్వం ప్రజాప్రభుత్వం, ప్రజలకు సేవ చేయడానికి, మంచి జీవనం అందించడానికి కట్టుబడి ఉంటుందన్నారు. పేదలను, భూనిర్వాసితులను ఎట్టిపరిస్థితుల్లో అనాథలను చేయదని, కొందరు ప్రతిపక్ష నాయకులు కావాలనే ప్రజా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను ఉసిగొలుపుతూ రెచ్చగొట్టే మాటలు చెప్పి అమాయక ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నారన్నారు. ఈవిషయమై ప్రజలు ఎవరి మాటలు నమ్మవద్దని, ఈప్రభుత్వం గత ప్రభుత్వంలా గుడ్డిగా ముందుకు వెళ్లడం లేదని, పక్కాప్రణాళికతో స్పష్టమైన విధానంతోనే ముందడుగు వేస్తుందన్నారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని హైడ్రా పనులుజనగామ జిల్లాలో కూడా మొదలు పెట్టాలని, హైడ్రాకు జనగామ జిల్లా ప్రజల తరుపున పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తెలిపారు.

## ఇరువురు నకిలీ పోలీసుల అరెస్ట్

*జనగామ టౌన్, అక్టోబరు 7 ప్రభాతవార్త :*



పోలీసులమని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్న ఇద్దరు యువకులను అరెస్టు చేసినట్లు ఏసీపీ పార్థసారథి తెలిపారు. జనగామ సర్కిల్ కార్యాలయంలో సోమవారం సీఐ దామోదర్‌రెడ్డితో కలిసి ఏసీపీ పార్థసారథి విలేకరుల సమావేశంలో ఇద్దరు నకిలీ పోలీసుల అరెస్టును చూపారు. అనంతరం సంఘటనకు సంబంధించి వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామానికిచెందిన బట్ట నితిన్ అనే యువకులు వారి స్నేహితులతో కలిసి నిడిగొండ గ్రామంలో వారి స్నేహితుడి చెల్లెలు ఫంక్షన్‌కు హాజరై తిరిగి వస్తున్న సమయంలో ఈనెల 5వ తేదీన రాత్రి 12గంటల సమయంలో యశ్వంతాపూర్ గ్రామానికిచెందిన కాముని వినయ్ (30), యామంకి మధు (31) యువకులు బైక్‌పై వచ్చి వారిని అడ్డగించి క్రైమ్ పోలీసులమని బెదిరించి కొట్టి వారినుంచి రూ.500లతోపాటు ఫోన్‌పే ద్వారా మరో 800వారి వద్దనుంచి వసూలు చేసి వారిని భయభ్రాంతులకు గురిచేశారని బాధితులు దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామానికిచెందిన బట్ట నితిన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, సోమవారం నిందితులు ఇద్దరు వినయ్, యామంకిలను అరెస్టు చేసి వారినుంచి మోటారు బైక్ తోపాటు రెండు మొబైల్‌ఫోన్స్, రూ.500 నగదు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ ఎవరైనా పోలీసులమని చెప్పి డబ్బులు వసూలు చేసినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. రాత్రి 11గంటలు దాటిన తరువాత అత్యవసరం అయితే తప్ప బయట తిరగవద్దన్నారు. ఎవరైనా ఇసుక అక్రమ రవాణాచేసినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడినట్లయితే వారి సమాచారం పోలీసులకు అందచేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో బతుకమ్మ సంబరాలు

*బచ్చన్నపేట, అక్టోబరు 7 ప్రభాతవార్త :*



ప్రభుత్వ ఆస్పత్రిలో బతుకమ్మ సంబరాలను ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆస్పత్రి సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సృజన, డాక్టర్ మానస, డాక్టర్ దీప్తి, డాక్టర్ అరుణ, డాక్టర్ ఝాన్సీ రెడ్డి, డా.రమ్య, స్టాఫ్‌నర్స్‌లు రోహిణి, జ్యోతి, జయశ్రీ,కవిత, నర్సులుశ్వేత, సీహెచ్‌ఓ జంగమ్మ, అనురాధ, లలిత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి


*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



సాల్వాపూర్ గ్రామ శివారులో సర్వే నెం.147 గల నెంబర్‌లో ప్రభుత్వ భూమి ఆక్రమణకు కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాకు బచ్చన్నపేట మండలం సాల్వాపూర్ రైతులు ఫిర్యాదుచేశారు. సాల్వాపూర్ గ్రామశివారులో 147లో 165ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఈ భూమిలో 29-25గుంటల ప్రభుత్వ భూమి గత 25సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిగా రికార్డులలో నమోదై ఉంది. మిగతా భూమి సాల్వాపూర్ గ్రామ బడుగు బలహీన వర్గాల రైతులకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని, ఆ భూమని రియల్ ఎస్టేట్ వ్యాపారులైన హైదరాబాద్ వాస్తవ్యులు మహేష్ గోలేచ ఇతరులు అక్రమంగా నకిలీ పత్రాలు సృష్టించి రైతుల పేరుమీద గల భూమిని ప్రభుత్వ భూమిని ఆక్రమించారు. ఈ భూమిని ఆక్రమించారని పలుమార్లు గ్రామస్తులు వెళ్లి అడగడంతో తమపై దౌర్జన్యంగా కేసులు, బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. దయతో సర్వేనంబర్ 147లోగల 29-25గుంటల ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేసి పట్టా పొందిన రైతులకు భూమి ఇప్పించాలని సాల్వాపూర్ గ్రామస్తులు, రైతులు మిద్దెల శ్రీధర్‌గౌడ్, బత్తిని వెంకటేశ్, కీసర పోషయ్య, నడిగొట్టుశ్రీకాంత్, కుక్కల ఐలయ్య, బోయినికొండ స్వామి, బండకింది బాలనర్సయ్య, బండకింది భూషయ్య, పాడాల చిన్న నర్సయ్య, కీసర నర్సింహులు కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు.

## శాంతిభద్రతలకోసమే కార్డన్ సెర్చ్

*బచ్చన్నపేట, అక్టోబరు 7 ప్రభాతవార్త :*



శాంతి భద్రతల పరిరక్షణ కోసం కార్డన్‌సెర్చ్ నిర్వహించినట్లు జనగామ ఏసీపీ పార్థసారథి తెలిపారు. మండల పరిధిలోని పోచన్నపేట గ్రామంలో సోమవారం బచ్చన్నపేట ఎస్ఐ హమీద్ ఆధ్వర్యంలో కార్డన్‌సెర్చ్ ద్వారా ప్రతీ ఇంటిని పోలీసులు తనిఖీలు నిర్వహించి శాంతిభద్రత పరిరక్షణకు పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగేసరైన పత్రాలు లేని 23ద్విచక్ర వాహనాలను సీజ్‌చేశారు. వేయి రూపాయల నిషేధిత గుట్కాలను, అక్రమ మద్యం బాటిళ్లను సీజ్ చేసినట్లు తెలిపారు. ఐదుగురు ఎస్ఐలు, 16మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## జనగామకు తరలిన పంచాయతీ ఉద్యోగులు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



తమకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్‌చేస్తూ సోమవారం బచ్చన్నపేట మండలం నుంచి గ్రామపంచాయతీ ఉద్యోగులు జిల్లా కలెక్టరేట్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా జేఏసీ నేత కొమురవెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక్కో గ్రామపంచాయతీలో నాలుగు నుంచి పదినెలల వరకు దాదాపు పెండింగ్ వేతనాలు సిబ్బందికి ఇచ్చేది ఉందని అన్నారు. ముఖ్యంగా దసరా, బతుకమ్మ పెద్దపండుగలు వస్తున్నా తమకు వేతనాలు అందకపోతే ఎలాఅని ఆయన ప్రశ్నించారు. గ్రామాల్లో తెల్లవారింది మొదలు రాత్రి వరకు విధులు నిర్వర్తిస్తున్నా తమపై చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఏఏ గ్రామ పంచాయతీల్లో ఎన్ని నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయో తెలుసుకొని వాటిని మొత్తం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషాకు, జిల్లా పంచాయతీ అధికారి నాగపురి స్వరూపరాణి, అదనపు జేసీ పింకేష్‌కుమార్ లకు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కారోబార్లు బాబుగౌడ్, ప్రభాకర్, నాగయ్య, లలిత, శ్రీనివాస్, సురేష్, శ్రీనివాస్, అశోక్, చంద్రశేఖర్, రాజిరెడ్డి, రాజు, సిబ్బంది దయాకర్, కిష్టయ్య, దేవయ్య పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న రామిని హరీష్

**- కొత్త డెడ్‌బాడీ ఫ్రీజర్ అందచేత**

*జనగామ టౌన్, అక్టోబరు 7 ప్రభాతవార్త :*
కరోనా కష్టకాలంలో ప్రజలకు రెండు ఉచిత అంబులెన్స్ సర్వీసులను అందించి కరోనా వైరస్‌తో ఉన్న ప్రజలను ఆస్పత్రిలో చేర్పించి ప్రమాదవశాత్తు మరణించిన వారిని వారి స్వస్థలాలకు పంపించడం, ఎవరూ ముందుకు రాకుంటే స్వయంగా అంతిమ సంస్కారాలను నిర్వహించేందుకు సహకారం అందించారు రామిని రమేష్. అదేవిధంగా గత మూడేళ్లక్రితం అందించిన డెడ్‌బాడీ ఫ్రీజర్ గత కొంతకాలంగా మరమ్మతు రాగా తిరిగి మళ్లీ కొత్త డెడ్‌బాడీ ఫ్రీజర్‌ను రామిని హరీష్ సోమవారం అందించి తన గొప్ప మానవత్వాన్ని చాటుకున్నారు. కాగా, కరోనా కష్టకాలంలో అంబేద్కర్‌సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మల్లిగారి రాజు మూడేళ్లుగా రాత్రింబవళ్ల అందుబాటులో ఉండి డెడ్‌బాడీ ఫ్రీజర్ బాక్స్ సేవలను అందించి గొప్ప మానవత్వాన్ని చాటుకున్నారు.

## మండల సోషల్‌మీడియా కన్వీనర్‌గా రెడ్డబోయిన మహేష్ ముదిరాజ్

*జనగామ టౌన్, అక్టోబరు 7 ప్రభాతవార్త :*



జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దాసరి క్రాంతి ముదిరాజ్ ఆధ్వర్యంలో నవీన్‌పెట్టం ఆదేశాల మేరకు జనగామ మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా రెడ్డబోయిన మహేష్ ముదిరాజ్‌ను నియమించారు. ఈసందర్భంగా సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు కొమ్మూరిప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని మహేష్‌కు అందచేసి ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకపోయి అందరికి అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం మండల కన్వీనర్ మహేష్ ముదిరాజ్ మాట్లాడుతూ నాకు ఇచ్చిన బాధ్యతను నిర్విరామంగా పనిచేస్తూ పార్టీ బలోపేతంకోసం కృషిచేస్తానని, అదేవిధంగా తన నియామకానికి కృషిచేసిన మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గాజె అనిల్, గ్రామశాఖ అధ్యక్షులు దండబోయిన ధర్మేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు అందరికి కృతజ్ఞతలు తెలియచేశారు.

# రైతులు పండించిన ప్రతిపంటకు బోనస్ చెల్లించాలి

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త

రైతులు పండించిన ధాన్యానికి బోనస్ గురించి గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రతి పంటకు బోనస్ ఇస్తామని ప్రకటించారు. అందులో ప్రధానమైనది వరి పంట, ధాన్యానికి క్వింటాలుకు 500/, బోనస్ ఇస్తామని చెప్పారు. ఆనాడు ఉన్న 2183 రూపాయల మద్దతు ధరను మ్యానిఫెస్టోలో 500/ రూపాయలను కలుపుతూ విడుదల చేసారు. సదరు ధర దొడ్డు రకాలకు ఉన్నది. అయితే సన్న రకానికే మద్దతు ధర ఇస్తాం దొడ్డు రకం ధాన్యానికి ఇవ్వమంటూ మోసపూరిత ప్రకటన చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్ని రకాల వడ్లకు 500 బోనస్ ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం, రాష్ట్రంలో నేడు వరి సాగైన విస్తీర్ణం సుమారు 60,39,000 వేల ఎకరాలు, దిగుబడి అంచనా ఈ ఖరీఫ్‌కు 1,46,28000 మెట్రిక్ టన్నులు ఇందులో సన్న రకాల సాగు విస్తీర్ణం 36,80,000 ఎకరాలు, సన్నధాన్యం దిగుబడి అంచనా 88,09,000 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకాల సాగు విస్తీర్ణం 23,59,000 ఎకరాలుంటే దొడ్డు ధాన్యం దిగుబడి అంచనా 58,18,000 మెట్రిక్ టన్నులుగా ఉందని ప్రభుత్వం ఇటీవల అంచన వేసినట్లు ప్రకటన చేసింది. మొత్తం అన్ని రకాల ధాన్యాలకు 500 బోనస్ ఇవ్వాలనే బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుంది. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి, రైతు వ్యతిరేక, రైతులకు ఆగం చేసే నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తే వారి నాశనం వారే కొనితెచ్చుకున్నవారమవుతారు. ఈ ఖరీఫ్‌కు అంచనా వేసిన 1,46,28000 మెట్రిక్ టన్నుల ధాన్యానికి బోనస్ 500 రూపాయలు అంటే సుమారు 7314 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది సన్న రకాలకు సంబంధించి 8809,000 మెట్రిక్ ట్నులు దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారో అందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పెంచిన మద్దతు ధర 2320 రూపాలుగా ఉంది. హామి ఇచ్చిన 500 బోనస్ కలుపుకొని 2820 రూపాయలు అవుతుంది. అంటే సన్నరకం ధాన్యానికి



సుమారు 4404 కోట్ల రూపాయలు బోనస్, దొడ్డు రకం వడ్లకు 2909 కోట్ల రూపాయలు బోనస్ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తం ధాన్యంలో కోతలు పెడుతూ ప్రభుత్వం 47లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసింది. ఈ ధాన్యానికి 2350 కోట్లు వెచ్చిస్తుంది. అంటే మొత్తం ధాన్యంకు ఇచ్చే బోనస్ 7314 కోట్లు ఉంటే ప్రభుత్వం రైతును మోసం చేస్తూ కేవలం 2350 కోట్లు మాత్రమే బోనస్ చెల్లించే విధంగా కొర్రీలు, కోతలు పెడుతుంది. ఈ చర్యలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద అమ్మితేనే బోనస్ ఇస్తామనటం సరైనది కాదు. క్రాఫ్ బుకింగ్ పోర్టల్‌లో వ్యవసాయ శాఖ వద్ద రైతు వివరాలు, పంట విస్తీర్ణం వివరాలు నమోదై ఉన్నాయి. దాని ఆధారంగా దిగుబడిని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. అంచనా వేసిన మొత్తం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం సన్నరకం బోనస్‌తో కలిపి 2820 రూపాయలకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటిస్తుంది. ప్రైవేటు వ్యాపారులు, మిల్లర్లు ఇతర ట్రేడర్లు ఇప్పటికే వచ్చి వడ్లను తేమశాతం పరిగణలోకి తీసుకోకుండా 2600 రూపాయల నుండి 3000 రూపాయల వరకు మార్కెట్‌లో అమ్ముడవుతుంది. ఇలా జరిగినప్పుడు రైతులు తమ పంటకు ఎక్కువ ధర వచ్చే చోటనే అమ్ముకుంటారు. కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్‌తో కలుపుకున్న 2820 రూపాయలు మాత్రమే అవుతున్నప్పుడు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల వద్ద అమ్మితే రైతుకు 200 రూపాయల నష్టం జరుగుతుంది. రైతులు ప్రభుత్వ కేంద్రాల్లో పంటను అమ్మలేదనే సాకుతో బోనస్‌ను ఎగ్గొట్టే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది. ప్రధానంగా రైతు ఎక్కడ తన ధాన్యాన్ని అమ్మినా బోనస్‌ను చెల్లించాల్సిందేనని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఉదాహరణకు ఒక రైతు తన ఎకరం సాగు చేసి 30 క్వింటాల్ల పంట వచ్చింది అనుకున్నప్పుడు సదరు రైతు పండించిన పంట వ్యవసాయ శాఖ క్రాఫ్ ముకింగ్ పోర్టల్‌లో నమోదు అయి ఉంటుంది. కాబట్టి సదరు రైతు ధాన్యాన్ని ఎక్కడ అమ్ముకున్నా అతని 30 క్వింటాళ్లకు సంబంధించిన 15 వేల రూపాయలను సదరు రైతు ఖాతాలో జమ చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుంది. ప్రైవేటు మార్కెట్‌లో ధర పడిపోయినప్పుడు రైతు తిరిగిగి కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని అమ్ముతాడు, లేదా ధర ఎక్కడ ఎక్కువ ఉంటే అక్కడ అమ్ముకుంటాడు. ప్రభుత్వానికి ధాన్యం అమ్మితేనే బోనస్ వర్తిస్తుందని, ప్రవైట్‌గా అమ్ముకుంటే బోనస్ వర్తించదనటం రైతులను ఆర్థికంగా వంచించటమే అవుతుంది. రైతు కష్టపడి పండించిన పంట ఎక్కడ అమ్ముకోవాలనే స్వేచ్ఛ రైతులకు ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బోనస్ చెల్లించే విషయంలోనూ కొర్రీలు పెడుతున్నట్లు సమాచారం. పాత పద్దతిలోనే కేవలం మద్దతు దరను మాత్రమే రైతులకు చెల్లించి బోనస్ 500 తర్వాత రైతుల ఖాతాల్లో జమ చేస్తామనటం దాటవేత దోరణికి నిదర్శనం, ఇప్పటికే కనీసం 50 శాతం కూడా కానీ రైతు రుణమాఫీ పూర్తయిందని చెప్పడం, రైతు భరోసాను ఒక సీజన్‌ను ఎగ్గొట్టడం, ఇప్పుడు బోనస్‌ను తర్వాత చెల్లిస్తామనటం ఇది హామీలను విస్మరించే కుట్రలో భాగమనే భావిస్తున్నాం. ఈ చర్యలు ఏ మాత్రం ఉపేక్షించేది లేదని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ హెచ్చరిస్తుందన్నారు. క్రాఫ్ బుకింగ్ పోర్టల్‌లో వచ్చే దిగుబడిలో ప్రతి క్వింటాల్‌కు రూ.500 రూపాయలు అకౌంట్‌లో వేయాలని, రైతు ధాన్యం ఎక్కడ అమ్మినా బోనస్‌ను వారి ఖాతాల్లో వేయాలి, దాటవేయడం కాకుండా వెంటనే బోనస్‌ను చెల్లించి ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, లేని పక్షంలో అది బోగస్ హామీగా ప్రజలు భావిస్తారని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## చర్యలు తీసుకోవాలంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు

చెన్నారావుపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త



గ్రామానికి సంబందించిన భూమిని అక్రమంగా కాజేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలంటూ మండలంలోని లింగగిరి గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. గ్రామ శివారులోని ఖాతా నెంబర్ 700, సర్వే నెంబర్ 302/1/3, 305/1, 305/2, 305/3, 305/4, 305/5, 311/1, 311/2లో మొత్తం నాలుగు ఎకరాల తొమ్మిది గుంటల భూమి ఉందన్నారు. కాని గ్రామానికి చెందిన సముద్రాల సుదర్శనచారికి కేవలం 18 గుంటలు మాత్రమే ఉండాల్సిందన్నారు. ఇట్టి సర్వే నెంబర్లు ఇతర రైతులకు సంబందించినవే అన్నారు. ఈ వ్యక్తి ఇతర రైతులతో పాటు బతుకమ్మ ఆట స్థలం సైతం సాదాబైనామాల ద్వారా అక్రమంగా రెవిన్యూ అధికారులతో మభ్యపెట్టి తనపేరా పట్టా చేయించుకున్నాడన్నారు. అతనికి రైతుబందు ద్వారా లబ్ది పొందుతున్నాడన్నారు. దీనిపై అధికారులు, స్పందించాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. సమగ్ర విచారణ చేపట్టి బతుకమ్మ స్థలాన్ని రైతుల భూమిని ఆక్రమిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో గ్రామ మాజీ సర్పంచ్‌లు మాదారపు భాస్కర్, మాదారపు చంద్రయ్య, బొమ్మనపల్లి గణేష్, పరకాల రాజన్న, బూడిద వెంకన్న, మల్లం సాగర్, అనుముల శ్రీనివాస్, అశోక్, చీకటి పెద్ద రాజు, చిన్నరాజు, సాదబోయిన అశోక్, అంబాల శ్రీనివాస్, తాడెం రామచంద్రు, మనోహార్, కుమారస్వామి, రమేష్ తదితరులు ఉన్నారు.

## పోచమ్మ ఆలయంలో మహాన్నదానం

నర్సంపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త

పోచమ్మ ఆలయంలో దుర్గామాత అమ్మవారి దగ్గర చండీ హోమం మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి ప్రత్యేకంగా హాజరై ఈ కార్యక్రమంలో పాలుపంచుకొని మహాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మహాన్నదాన కార్యక్రమం కౌన్సిలర్ నాగిశెట్టి ప్రద్యుప్రసాద్, పుట్ట నిర్మల సాంబమూర్తి, కుటుంబ సభ్యులచే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వేద పండితులు నిశాంత్ శర్మ, జరిపించగా పట్టణంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ శీలం సత్యనారాయణ, అమ్మవారి భక్తులు, నాగిశెట్టి ప్రణీత, ప్రవీణ్, చౌడారపు సుమలత, మధు, ముస్కు, మాధవి రాజేందర్, మామిడాల యాదమ్మ, బిక్షపతి, తాళ్లపల్లి కళ్యాణి, సతీష్, బండి మాధవి, సుధాకర్, మామిడాల కవిత, అదర్ సండే రమాదేవి, కోల పద్మ, వేముల సునీత, శ్రీరాముల స్వరూప, రాళ్లబండి సరోజన, సూత్రపు సరిత, శేర్ల శ్రీనివాస్, ద్యాగల ప్రియాంక, మామిడాల సరోజన, ఇప్ప గణేష్, పట్టణంలోని ముఖ్యులందరు అత్యధికంగ పాల్గొని ఆ అమ్మవారి ఆశిస్సులు పొందారు.



## ఆరోగ్య తెలంగాణనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

నల్లబెల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త

సంపూర్ణ ఆరోగ్య తెలంగాణ రాష్ట్రమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ పేర్కొన్నారు. మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన వలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు నాణ్యమైన కార్పొరేటర్ స్థాయి వైద్యం అందించాలని దృక్పథంతో అనారోగ్య బాధితులకు చికిత్స చేయించుకున్న అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వారి వారి చికిత్సకు తగ్గట్టుగా చెక్కుల రూపేనా ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి గతంలో కంటే రెట్టింపు నిధులను కేటాయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారము. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీపతి సుమన్, మాజీ ఎంపిటిసి గుండాల రాజకొమురయ్య, బీసీ సెల్ గ్రామ అధ్యక్షుడు ఆడిచర్ల శ్రీనివాస్, కార్యదర్శి దండం రాజేష్, మురహరి కిరణ్, కృష్ణ, నవీన్, హుస్సేన్, పాక కుమార్, రాజు, పాల్గొన్నారు.



## టఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సాంబరావు

నల్లబెల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం టఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన ఆకుల సాంబరాజు ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.చీమ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఎజెండాగా వినూత్న రీతిలో ఉద్యమాన్ని చేసి రాష్ట్ర జాతీయ, అంతర్జాతీయ మీడియాలను ఆకర్షించి తనదంటూ ఓ ప్రత్యేకత చాటుకున్న ఆకుల సాంబరావును రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఉద్యమ సమయంలో గల్లీ స్థాయి నుండి ఢిల్లీ స్థాయి వరకు రాష్ట్ర ఉద్యమ పోరాటాన్ని ఉదృతం చేయటంలో కీలక పాత్ర పోషించారన్నారు. గత ఆరు సంవత్సరాల నుండి ఉద్యమకారుల ఫోరం ఉద్యమకారుల సంక్షేమం కొరకు కొట్లాడుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సాంబరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర స్థాయి కార్యవర్గంలో ఉపాధ్యక్షునిగా అవకాశం కల్పించిన రాష్ట్ర జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలను తెలియజేశారు. ప్రభుత్వం నుండి ఉద్యమకారులకు వచ్చే ప్రతి సంక్షేమ పథకం త్వరితగతిన అందేలా చొరవ చూపడంతో పాటు ఉద్యమిస్తామని ఆయన పేర్కొన్నారు.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

# రుణమాఫీపై భూపాలపల్లి, మహదేవపూర్‌లో హెల్ప్‌డెస్క్‌లు

-జయశంకర్ భూపాలపల్లి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

రుణమాఫీ ప్రక్రియపై రైతులకు, సలహాలు సూచనలు అందజేసేందుకు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం, అలాగే భూపాలపల్లి, మహదేవపూర్ కార్యాలయాలల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారిని ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ప్రజావాణి అనంతరం రుణమాఫీ ప్రక్రియపై రైతుల నుండి దరఖాస్తులు వస్తున్నాయని, అందువల్ల వారి సమస్యలు నివృత్తి చేసేందుకు కలెక్టరేట్‌లోని జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయంలోను అలాగే భూపాలపల్లి, మహదేవపూర్ మండలాల్లోని సహాయ వ్యవసాయ అధికారుల కార్యాలయాల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. రైతులు రుణమాఫీకి సంబంధించి సలహాలు, సూచనల కొరకు జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయం, కలెక్టరేట్‌లోని ఎఫ్-26 కార్యాలయంలో కానీ ఫోన్ ద్వారా విజయభాస్కర్ 7288894787 అలాగే సహాయ వ్యవసాయ సంచాలకులు జే బాబు 7288894710, భూపాలపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ 7288894771, మహదేవపూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీపాల్ 7288894760లకు కాల్ చేసి కూడా తమ యొక్క సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. కార్యాలయ పనివేళల్లో ఉదయం 10:30నుండి సాయంత్రం 5గంటల్లోపు నేరుగా కార్యాలయాలకు వచ్చికానీ లేదా ఫోన్ ద్వారా గాని రైతులు రుణమాఫీకి సంబంధించిన సమస్యల గురించి తెలుసుకోవచ్చని ఆయన సూచించారు. వచ్చినటువంటి ఫిర్యాదులపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు

భూపాలపల్లి, అక్టోబర్07, ప్రభాతవార్త



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ బడితెల సమ్మయ్య ఆధ్వర్యంలో సోమవారం మున్సిపాలిటి మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు జన్మదిన వేడుకలను కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేట్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాసనపల్లి కుమార్, బి నరేందర్, ఆరేల్ల బాపు, సురేష్, నరేష్, త్రివేద్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలి

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి తగు చర్యల నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్‌మెంట్ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..అధికారులకు ఎండార్స్‌మెంట్ చేసిన, దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తును నిశిత పరిశీలన చేయాలని, తదుపరి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణిలో 44దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ప్రజావాణిలో మొత్తం 383దరఖాస్తులు రాగా 205పరిష్కారించారని 183దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. వచ్చే వారం తహశీల్దార్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు ఇప్పటి వరకు ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించబడినవని, పెండింగ్‌పై నివేదికలు అందజేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## యువసేన యూత్ అధ్యక్షుడిగా రాజేష్

చెన్నారావుపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త




మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలోని యువసేన యూత్ నూతన కమిటీని సభ్యులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కూస రాజశేఖర్ ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా నల్ల గణేష్, కార్యదర్శిగా కూస వెంకట్, కోశాధికారిగా పెంతల రంజిత్, సలహాదారులుగా ఎరుకల ప్రశాంత్, అరిగెల ప్రవీణ్‌లు ఉన్నారు. కాగా సభ్యులుగా కూస రాజేష్, సింగిరెడ్డి సురేష్ పెంతల ప్రవీణ్, కొనుకటి అఖిల్, పైనాల సందీప్, పెండ్లి శ్రావణకృష్ణ, పెండ్లి రఘువరన్ తదితరులు ఉన్నారు.

## ఉద్యమకారుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

నల్లబెల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త



గత మూడు నెలల క్రితం తీవ్ర గాయాల పాలై చికిత్స పొందుతున్న మలిదశ ఉద్యమకారుడు, ఉపాధ్యాయుడు కవి, రచయిత కందుల గోవర్ధన్‌ను బీఆర్ఎస్ నాయకులు సోమవారం పరామర్శించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బానోతు సారంగపాణి గోవర్ధన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతో పాటు ఉద్యమకారున్ని ప్రభుత్వం ఆదుకోవడంతో పాటు మెరుగైన వైద్యాన్ని అందించాలని ఆయన కోరారు. వీరి వెంట పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్‌రావు తదితరులు ఉన్నారు.

## ఎస్టి బాలుర వసతిగృహాన్ని ఏర్పాటు చేయాలి

గార్ల, అక్టోబర్7 ప్రభాతవార్త:



ఏజన్సి మండలమైన గార్ల మండల కేంద్రంలో ఎస్టి బాలుర వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని బహుజన సమాజ్ పార్టి ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఎస్టి బాలుర వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఆయన నాయకులతో డిప్యూటి తహశీల్దార్ సుధాకర్ నాయక్‌కు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు మండల పరిధిలో జనాభా ప్రాతిపదికన చూస్తే ఎస్టి విద్యార్థులు సంఖ్య ఎక్కువ ఉండటం, జూనియర్, డిగ్రీ కళాశాలలో, పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు మండల పరిధి సుదూర ప్రాంతాల నుండి నిత్యం మండల కేంద్రానికి వచ్చి విద్యనభ్యసించడంలో రాకపోకల ప్రయాణంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఉన్న ఎస్సి, బిసి వసతి గృహాలతో పాటు ఎస్టి వసతి గృహాన్ని నిర్మాణాత్మకంగా చేపట్టేదిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో బిఎస్పి మండల అధ్యక్షులు మాళోత్ సుధాకర్, సేవాలాల్ సేనా అధ్యక్షులు సాయికుమార్, రవి, తదితరులున్నారు.

# మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి, అక్టోబర్07, ప్రభాతవార్త



సింగరేణిలోని జీఎం కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు) బ్రాంచి కార్యదర్శి కంపేటి రాజయ్య ఆధ్వర్యంలో ఎస్ఓటుజిఎం కవీంద్రకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కంపేటి రాజయ్య మాట్లాడుతూ ఏరియాలో ఎక్స్‌ర్నల్, కారుణ్య నియామకాల ద్వారా మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున విధుల్లో చేరినందున వారి కొరకు క్రచ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. క్రచ్ ఏర్పాటు వలన సమయానికి చిన్న పిల్లలకు ఫీడింగ్ ఇవ్వడానికి అవకాశం ఉంటుందని, ఈ విషయంలో గతంలో రెండు సార్లు వినతి పత్రం ఇవ్వటం జరిగిందన్నారు. సింగరేణిలోని కొన్ని ఏరియాల్లో క్రచ్‌ను త్వరలో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నందున భూపాలపల్లిలో సైతం అమలు చేయాలన్నారు. సిబ్బంది కొరతను చూపుతూ మహిళా ఉద్యోగులకు సెలవులను ఇవ్వటం లేదని, వారి కుటుంబ పరిస్థితులను అర్థం చేసుకొని సీసీఎల్‌లను ఇవ్వాలని కోరారు. మహిళా క్లరికల్ ఉద్యోగులకు సీటు టైపు క్వార్టర్స్‌ను అందజేయాలని, అదే విధంగా వారికి వాష్ రూంలను ఏర్పాటు చేయాలని, రెస్టెషర్ హాల్‌ను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జీఎం కార్యాలయంకు చెందిన పలువురు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేటి మెగా జాబ్‌మేళాను నిరుద్యోగులు విజయవంతం చేయాలి

గార్ల, అక్టోబర్7 ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్ ఆధ్వర్యంలో నేడు 8వతేది మంగళవారం పోలీస్‌శాఖ వారు మహబూబాబాద్ పట్టణంలో పాల్గొనున్న కంపెనీలతో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళాలో నిరుద్యోగులు హజరై సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని ఎస్సై జీనత్‌కుమార్ ఒకప్రకటనలో కోరారు. మెగా జాబ్‌మేళాలో 40కిపైగా కంపెనీలు పాల్గొంటాయని, విద్యార్హత, నైపుణ్యం, ప్రతిభ ఆధారంగా తగిన వేతనంతో 2000కు పైగా ఉద్యోగ అవకాశాలు కంపెనీల ద్వారా పొందేఅవకాశం ఉందని పెర్కొన్నారు. 10వ తరగతి, ఇంటర్, డిప్లొమా, ఐటిఐ, డిగ్రీ, ఎంబిఏ, ఎంసిఏ, బిటెక్, ఫార్మసీ తదితర అర్హతలు ఆధారంగా తగిన వేతనంతో ఆయా కంపెనీలలో ఉద్యోగాలు, పొందే అవకాశం ఉందని మండలంలోని ఏజన్సి యువతతో పాటు ప్రతిఒక్కరు ఈబంగారు అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు.

# డిఎస్సి అభ్యర్థుల నియామక పత్రాల పంపిణీకి ఏర్పాట్లు చేయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



మహబూబాబాద్,అక్టోబర్7,ప్రభాతవార్త: హైద్రాబాద్‌లోని ఎల్.బి స్టేడియంలో ఈ నెల 9న డిఎస్సి అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ డిఎస్సి నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన 376మంది నూతన ఉపాధ్యాయులకు ఈ నెల 9న నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. అందుకు అభ్యర్థులు ఒకరోజు ముందుగా జిల్లా కేంద్రానికి వచ్చే విధంగా చూడాలని అవసరమైన వసతి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వారిని తరలించేందుకు 8బస్సులను ఏర్పాటు చేశామని ప్రతి బస్సులో ఒక పోలీస్, రెవెన్యూ, మెడికల్ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అధనపు ఎస్పి చెన్నయ్య, జెడ్పిసీఈవో నర్మద, డిపిఒ హరిప్రసాద్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సైద, డియంహెచ్‌వో మురళిధర్, డిఈవో రాజేశ్వర్‌రావు, తహశీల్దార్ భగవాన్‌రెడ్డి, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతి కోసం కృషిచేద్దాం

**-వామపక్ష నేతల పిలుపు**

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్7,ప్రభాతవార్త:




ప్రపంచ శాంతి కోసం కృషిచేయాలని వామపక్ష పార్టీల నేతలు బి.అజయ్‌సారథి రెడ్డి, హెచ్.లింగ్యానాయక్, సమ్మెట రాజమౌళి, గుజ్జుదేవేందర్, జగ్గన్నలు పిలుపునిచ్చారు. పాలస్తినా ఇజ్రాయిల్ దాడిని ఖండించాలని కోరుతూ సోమవారం పాలస్తినా-ఇజ్రాయిల్ దాడిని ఖండించాలని కోరుతూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరసన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలస్తినా, ఇజ్రాయిల్ దాడులను వెంటనే ఆపాలన్నారు. సంవత్సరం నుండి పాలస్తినాపై ఇజ్రాయిల్ బీకర దాడులు చేస్తుందన్నారు. ఈ దాడుల వల్ల లక్షలాదిమంది చిన్నారులు మహిళలు, విద్యార్థులు మరణిస్తున్నారన్నారు. అమెరికా కనుసన్నల్లో ఈ యుద్దాలు నడుస్తున్నాయన్నారు. ఒకదేశంపై ఒకదేశం దాడులు చేసుకునే సాంప్రదాయాలు నడుస్తున్నాయన్నారు. ఈ యుద్దాల వల్ల రానున్న కాలంలో ప్రపంచంలో ఈ సంస్కృతి అన్ని దేశాలకు వెళ్లి వినాశనానికి దారితీస్తుందన్నారు. భారతదేశం గొప్ప లౌకిక దేశం అని దీనిని ప్రతి ఒక్కరు కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, సామ పాపయ్య, సూర్యం, శ్రీధర్, వెంకన్న, కోటేష్, జబ్బార్, రమేష్, రవీందర్, మహమూద్, కల్పన, నాగరాజు, అశ్విని, మునిత, మల్లయ్య, శ్రీనాధ్, రాజు, వెంకన్న, ఎలేంద్ర, శ్రీజ, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సేవ చేయడం అభినందనీయం

**-తహశీల్దారు డి.సైదులు, ఎస్సై సతీష్‌గౌడ్**

మరిపెడ,అక్టోబర్7,ప్రభాతవార్త: కాజీపేట ఫాతిమా చర్చ విచారణ కమిటీ ఆధ్వర్యంలో వరథ బాధితులకు సరుకులు అందించడం అభినందనీయమని మరిపెడ తహశీల్దారు డి.సైదులు, ఎస్సై బొలగాని సతీష్‌గౌడ్‌లు అన్నారు. సోమవారం మండలంలోని సీతారాంతండా వరద బాధితులకు నిత్యవసర వస్తువుల కిట్స్ వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. 56కుటుంబాలకు నిత్యవసర సరుకులతోపాటు బట్టలు, వాటర్‌బాటిల్స్ తదితర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తండా ప్రజలు సర్వస్వం కోల్పోయి తీవ్రంగా నష్టపోయారన్నారు. అలాంటి వారి కోసం అనేక స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి చేయూత అందించాలని సూచించారు. ధరావత్ సోమ్లనాయక్, దొంతు లెనిన్, ఫాదర్ కాసు మర్రెడ్డి, దయాసాగర్, టిడి టామి, ప్రకాష్‌రెడ్డి, జిన్న లచ్చయ్య తండావాసులు పాల్గొన్నారు.



## నూకల నరేష్‌రెడ్డి ఎందరికో ఆదర్శం

మరిపెడ,అక్టోబర్7,ప్రభాతవార్త:



నూకల నరేష్‌రెడ్డి ఎందరికో ఆదర్శమని ఆర్‌ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ ఆర్గనైజర్ రేసు సత్తిరెడ్డి అన్నారు. ఇటీవల నరేష్‌రెడ్డి అకాల మరణం చెందగా సోమవారం ఉత్సవ కమిటీ సభ్యులు వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నరేష్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎలాంటి పదవులు ఆశించకుండా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేసిన మహానుభావుడు నరేష్‌రెడ్డి అని కొనియాడారు. అనంతరం మున్సిపాలిటి కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో చండిదేవి అవతారంలో ఉన్న దుర్గాదేవి ప్రత్యేక పూజలో పాల్గొని మొక్కులు చెల్లించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దర్గయ్య ఆశయ సాధనకోసం కార్యకర్తలు పోరాటాలు చేయాలి




**-సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు గొల్లపల్లి నాగయ్య**

కురవి,అక్టోబర్7.ప్రభాతవార్త: పిట్టల దర్గయ్య ఆశయ సాధన కోసం కార్యకర్తలు ప్రజా పోరాటాలు ఉదృతం చేయాలని సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు జి.నాగయ్య పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని బలపాలలో ఏర్పాటు చేసిన పిట్టల దర్గయ్య సంస్మరణ సభలో వారు మాట్లాడుతూ పిట్టల దర్గయ్య కమ్యూనిస్టుగా పేద ప్రజల సమస్యలను తీసుకొని గ్రామంలో అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. గ్రామంలో అందరిని కలుపుకొని నిజాయితీగా గ్రామాభివృద్ధికి కృషిచేశారని తెలిపారు. నేటి ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామిలను అమలు చేయడంలో వెనుకబడ్డారన్నారు. కేంద్రంలోని బిజెపి పేదలను మరిచి కార్పోరేట్లకు దాసోహం తెలియజేస్తుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పెద్దఎత్తున పోరాడాలని కోరారు. జి.రాములు, సాధుల శ్రీనివాస్, ఆకుల రాజు, శెట్టి వెంకన్న, అలువాల వీరయ్య, మల్లేడి కోటయ్య, సైదులు, అశోక్, శ్రీనివాస్, వీరన్న, సుధాకర్, మల్సూర్, కృష్ణయ్య, వెంకన్న, మల్లయ్య, కిషన్, వెంకన్న, శ్రీనివాస్, సత్యం, వివిధ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## కొండ సురేఖవి చౌకబారు మాటలు

**-ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్**

కురవి,అక్టోబర్7,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రి కొండ సురేఖవి చౌకబారు మాటలు అని ఆమె సంస్కారాన్ని తెలియజేస్తాయని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అయిపోతున్నా మహిళలకు చీరలు ఏవి అని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భాష మూలంగా ముఖ్యమంత్రి పదవి గౌరవం తగ్గుతుందన్నారు. మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు గత పది నెలల్లో పదిపైసల పని కూడా చేయలేకపోయారని ఎద్దెవా చేశారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం మీతో కలసి మేము కూడా ముఖ్యమంత్రి వద్దకు వస్తామని అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ ఆంగోతు బిందు, బిఆర్‌ఎస్ నాయకులు నరహరిగౌడ్, సూరయ్య, హార్జున్ చవాన్, నూతక్కి నర్సింహారావు, పద్మ, నెహ్రూనాయక్, శ్రీనునాయక్, భద్రు, కిషన్, వినోద్, వీరన్న, కల్లెపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం ఎంపిడివోగా విజయలక్ష్మి

బయ్యారం,అక్టోబర్7,ప్రభాతవార్త:



ఎంపిడివోగా జి.విజయలక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో సార్వత్రిక ఎన్నికల ముందు ఎంపిడివోగా విధులు నిర్వహించిన శ్రీనివాసులు ఆగస్టుమాసంలో అనారోగ్యంతో మృతిచెందారు. సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న దైవాదీనంను ఇంచార్జ్ ఎంపిడివోగా నియమించారు. కురవి ఎంపిడివోగా విధులు నిర్వహించిన విజయలక్ష్మి బదిలీపై బయ్యారం మండలానికి వచ్చారు.

## మహిళలందరికి బతుకమ్మ చీరలు పంపిణి చేయాలి

గార్ల, అక్టోబర్7 ప్రభాతవార్త: డ్వాక్రా గ్రూపులతో సంబంధం లేకుండా మహిళలందరికి బతుకమ్మ చీరలు పంపిణి చేయాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు, మాజీ వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రూపులలో ఉన్న మహిలకు మాత్రమేబతుకమ్మ చీరలు పంపిణి చేయాలని ప్రభత్వం తీసుకున్న నిర్ణయం సరియైనది కాదని, మహిళలను చిన్నచూపు చూడటం భావ్యంకాదన్నారు. బతుకమ్మ పండుగ వస్తుందంటే మహిళలకు చీరలు గుర్తుకు వస్తాయని, బతుకమ్మ పండుగ సందర్భంగా అందిస్తున్న చీరలలో నాణ్యత లేదని, అందించే నాసిరకమైన చీరలు గ్రూపు మహిళలకు మాత్రమే ఇవ్వడం బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలందరికి అవమానమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని గ్రూపు సభ్యుల మహిళలతో సంబంధం లేకుండా అందరికి చీరలు పంపిణి చేయాలని డిమాండ్ చేశారు.



# రావణ వద ఏర్పాట్లు పరిశీలన



తొర్రూరు,అక్టోబర్ 07,ప్రభాతవార్త

దసరా ఉత్సవాల్లో ఓట్స్ ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని యతి రాజరావు పార్కులో నిర్వహించే రవణ వద ఏర్పాట్లను సోమవారం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు దసరా పర్వదిన సందర్భంగా చెడుపై మంచి విజయం సాధించే సాంకేతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డిల సహకారంతో రావణ వద కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, జిల్లా కా ంగ్రెస్ నాయకులు మామిడాల తిరుపతిరెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ నర్మాటి గజానంద్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు జలకం శ్రీనివాస్ గౌడ్, నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, తూనం శ్రవణ్ కుమార్, హనుమాండ్ల నరేందర్ రెడ్డి, కిషన్ యాదవ్, దొంగరి శంకర్, ధర్మారపు మహేందర్, కృపాకర్ రాజు, బచ్చలి లక్ష్మణ్, మహబూబ్ రెడ్డి, వెంకన్న యాదవ్, బిజ్జల అనిల్, సురేందర్, ముద్దసాని సురేష్, అరవింద్, ఎనగందుల శ్రీనివాస్, రామ్మూర్తి, నడిగడ్డ మధు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## మాలల ముత్యాలమ్మ తల్లి దేవాలయానికి భూమిపూజ

నెల్లికుదురు,అక్టోబర్ 7, ప్రభాతవార్త



మాలల ముత్యాలమ్మ తల్లి దేవాలయానికి మండల కేంద్రంలో భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఈ కార్యక్రమానికి జాతీయ మాలమహానాడు రాష్ట్ర అద్యక్షులు పిల్లి సుధాకర్, మాలమహానాడు జాతీయ కార్యదర్శి అశోద బాస్కర్, పుర ప్రముఖులు, మాలల సహోదరులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, స్దానిక నాయకులు పులి రామచంద్రు, ఆదిరెడ్డి. బక్కిరెడ్డి, గార ఉపేందర్, వరిపెల్లి ఉప్పలయ్య, కందగట్ల వెంకటేష్, రత్నపురం యాకయ్య, కారెం ప్రశాంత్, మయ్య వెంకన్న, బొట్టుమంచి బిక్షపతిలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రతిరోజు వ్యాయామానికి ప్రాధాన్యం ఇవ్వాలి

తొర్రూరు,అక్టోబర్ 07,ప్రభాతవార్త



ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ వ్యాయామానికి ప్రాధాన్యం ఇవ్వాలని వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు వింజమూరి సుధాకర్ అన్నారు. వాకర్స్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం సోమవారం డివిజన్ కేంద్రలోని యతి రాజారావు పార్కులో నిర్వహించారు. అసోసియేషన్ ప్రతినిధులు కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ వ్యాయామం అనేది ఒత్తిడిని ఎదుర్కోవడానికి, మానసిక శ్రేయస్సును మెరుగుపరచడానికి సులభమైన, మార్గమన్నారు. నడక అన్ని వయస్సుల వారికి ఫిట్‌నెస్ స్థాయిలను పెంచే వ్యాయామం, పెద్దగా ఖర్చు చేయాల్సిన అవసరంగాని, శ్రమగానీ లేకుండా అందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. నడక వల్ల రక్తప్రసరణ పెరిగి శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందన్నారు. నడక రక్తపోటును అదుపులో ఉంచుతుందని, రోజూ వాకింగ్ చేయడం ద్వారా శరీరానికి ఆక్సిజన్ పుష్కలంగా అందుతుందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నార్మాణానికి శారీరక శ్రమ వ్యాయామం తప్పనిసరి అని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మోడెం సోమ నరసయ్య ప్రధాన కార్యదరి ్శ యాకయ్య, కోశాధికారి మహేష్, ఉపాధ్యక్షుడు రవీందర్, ప్రతినిధులు రాములు, రవి, చీకటి వెంకన్న, రాయిశెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత వద్ద అన్నదాన కార్యక్రమం


చిన్నగూడూరు,అక్టోబర్7,ప్రభాతవార్త



మండల కేంద్రంలోని స్థానిక రైస్‌మిల్ వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత విగ్రహం ప్రతిష్టించి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం దుర్గామాత మండపం వద్ద ఈశ్వరరావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు, భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నవీన్, శివయ్య, దేశగాని రవి, నవీన్ గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వెలగని వీది దీపాలు

చిన్నగూడూరు,అక్టోబర్7,ప్రభాతవార్త



మండలకేంద్రంలోని పలు కాలనీలో వీది దీపాలు వెలుగడం లేదు. స్థానిక ముత్యాలమ్మ గుడికి వెళ్లే మార్గం నుండి దాశరథి గ్రంథాలయం వరకు అదేవిధంగా మీసేవ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రధాన వీదులతో పాటు కొన్ని వీదుల్లో వీది దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయంలో ఎటైనా వెళ్లాలంటే చీకట్లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందని చికట్లో పాములు, తేళ్లు ఎక్కడ కాటు వేస్తాయోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబందిత అధికారులు వీది దీపాలు పెట్టించాలని గ్రామపంచాయతీ అధికారులను కోరుతున్నారు.

## పశువైద్యాదికారి అందుబాటులో లేకపోవడంతో

### కాడెద్దు మృతి

దంతాలపల్లి,అక్టోబర్ 7, ప్రభాతవార్త



మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామంలో గోలి నాగరాజుకు చెందిన కాడెద్దు అనారోగ్యంతో ఉండటంతో స్దానిక మండల కేంద్రంలో ఉన్న పశువైద్యాధికారి అందుబాటులో లేకపోవడంతో సోమవారం ప్రవేట్ పశువైద్యాధికారిని పిలిచి వైద్యం చేసిన క్రమంలో పశువులకు సంబందించిన ట్రావిస్‌స్టాండ్ ఉన్నా, నేల భాగంలో సమతుల్య నిర్మానం చేపట్టకపోవడంతో ప్రమాధవశాత్తు జారీ కాడెద్దు ట్రావిస్ ఇనుపకడ్డికి బలంగా తాకడంతో ఎద్దు మృతి చెందినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు నాగరాజు మాట్లాడుతూ...పశువుల స్టాండ్‌కు పశువైద్యాధికారు సరైన రీతిలో నిర్మానం చేపట్టకపోవడంతో సుమారు రూ.70వేల విలువైన కాడెద్దు మృతిచెందినట్లు తెలిపారు. ఇప్పటికైన పశువైద్యాధికారి స్పందించి సమంగా ట్రావిస్ నిర్మాణం చేపట్టాలన్నారు. తహశీల్దార్ రాజేశ్వర్‌రావుకు వినతిపత్రం అందచేయగా అర్‌ఐ నజిముద్దీన్ పంచనామ నిర్వహించారు.

## భక్తిశ్రద్దలతో దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు

గార్ల, అక్టోబర్7 ప్రభాతవార్త:



దేవి అమ్మవారి శరన్నవ రాత్రులను పురష్కరించు కొని మండల కేంద్రంలోని వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతుల స్వగృహంలో మహిళలతో కలిసి దేవి అమ్మవారికి భక్తిశ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవినవరాత్రులలో భాగంగా 5వరోజు సోమవారం దేవిఅమ్మవారిని పూలమాలలతో ప్రత్యేక అలంకరించి మహచండి దేవిగా అమ్మవారికి పసుపు కుంకుమలు, పూలు, పండ్లు, సమర్పించి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారి ప్రత్యేక పూజలు అనంతరం మహిళలలకు పసుపు, కుంకుమలు వాయినాలు అందించారు. కుటుంబసభ్యులు వేమిశెట్టి కవిత, అనుప్రియ, శ్రావణి, మహిళలు సీతామహలక్ష్మీ, పి.కవిత, రమాదేవి, ఉమా, పార్వతి, కళావతి, ప్రవీణ, తదితరులున్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

నర్సింహులపేట,అక్టోబర్ 7, ప్రభాతవార్త



అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాబని తహశీల్దార్ నాగరాజు హెచ్చరించారు. సోమవారం మండలంలోని కౌసల్యదేవిపల్లి ఆకేరువాగులో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రీచ్‌ల్లో జేసిబి సహాయంతో ట్రెంచ్ కోట్టించి, ట్రెంచ్‌ను తొలగిస్తే కఠిన చర్యలతోపాటు వాహానంలపై కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

## పేద పద్మశాలి విద్యార్దులకు పొపా బాసట

నర్సింహులపేట,అక్టోబర్ 7, ప్రభాతవార్త

పేద పద్మశాలి విద్యార్దులకు పొపా బాసటగా నిలుస్తుందని జిల్లా అఫిసియల్స్ అండ్ ప్రొఫెషనల్ అధ్యక్షులు బుధరపు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల పొపా అద్యక్షులు కొండబత్తిని రవికుమార్ అద్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....ప్రతిభ కనపర్చిన విద్యార్దులకు పొపా బాసటగా నిలుస్తుందని, పద్మశాలి కులస్తుల్లో 10వ, ఇంటర్‌తోపాటు పలు వృత్తిపరమైన కోర్సుల్లో అడ్మిషన్ సాధించిన వారికి, ప్రతిభా వంతులైన పద్మశాల విద్యార్దులకు, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి, రాష్ట్రస్దాయి క్రీడల్లో రాణించిన వారికి పద్మశాలి ప్రతిభా పురష్కార్.. 2024 అవార్డులు, జిల్లా స్దాయిలో ప్రతిభ కనపర్చిన విద్యార్దులకు ఈ నెల 11న తొర్రూరులో వందేమాతరం పౌండేషన్ అవార్డులు అందచేయనున్నట్లు, వివరాల కోసం ఈ నెల 9వరకు 9441670180, 9441055082లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, కోశాధికారి శ్రీనివాస్, ఉపాద్యక్షులు యాకన్న, నాగేశ్వర్‌రావు, చందా రవీంద్రకుమార్, రవీందర్, విజయ్ ,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

గూడూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుచ తప్పకుండా అమలు చేస్తున్న ఘనత రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన జన్మదిన వేడుకలను నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ మైనారిటీసెల్ రాష్ట్ర నాయకుడు ఎండి యాకుబ్‌పాషాతో కలిసి మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే సిఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో సఫలీకృతులయ్యారన్నారు. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత మహిళలకు పెద్దపీట వేస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి వంటి పథకాలను విజయవంతంగా కొనసాగిస్తు ప్రజల మన్ననలను పొందుతున్నారన్నారు. రైతు రుణమాఫీని సిఎం ఇచ్చిన గడువులోగా అమలు చేసి రైతులకు ఆపద్బాంధవుడిగా నిలిచారన్నారు. ప్రజాపాలన నిర్వహణ సందర్భంగా ప్రభుత్వ ధృష్టికి వచ్చిన సమస్యలపై స్పందించిన సిఎం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని నిరూపించారన్నారు. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే విధంగా ప్రభుత్వం కసరత్తు ప్రారంభించడం హర్షించదగిన విషయమన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్, ఎంపి బలరాంనాయక్, మంత్రి సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డిల సహకారంతో జిల్లా అభివృద్ధి ముందడుగు వేస్తున్నదన్నారు. రేషన్‌కార్డులు, హెల్త్ కార్డులను డిజిటల్ కార్డులుగా అందించేందుకు ఇప్పటికే



సర్వే కొనసాగుతున్నదన్నారు. మైనారిటీ సెల్ నాయకుడు యాకుబ్‌పాషా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వం కొనసాగిస్తున్న ప్రజాపాలన గిట్టని ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. హైదరాబాద్‌ను వరదనీటి బాధల నుండి విముక్తి కలిగించేందుకు అమలు చేస్తున్న హైడ్రాను అడ్డుపెట్టుకొని ప్రభుత్వంపై బురదజల్లడం సరైందికాదన్నారు. వారి ప్రభుత్వ హయాంలో చేయని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని, విమర్శించడం మానేసి ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వంతో సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు కన్నబోయిన వెంకన్న, మండల మల్లేష్, శివకృష్ణ, కుమారస్వామి, లక్ష్మణ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు. కాగా సమావేశానికి ముందు రమేష్‌నాయక్ బర్త్‌డే కేక్ కట్ చేయగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ముస్తాబవుతున్న బతుకమ్మ ఘాట్‌లు

గూడూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త

మండలంలో ఐదు రోజులుగా బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకుంటున్నారు. తీరొక్క పూలతో తయారు చేసిన బతుకమ్మలతో మహిళలు ఆయా గ్రామాల ఆలయాల్లో బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలు వేస్తూ సందడి చేస్తున్నారు. కాగా ఈనెల 10న ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ వేడుకల కొరకు బతుకమ్మఘాట్‌ల వద్ద ఏర్పాట్లను ముమ్మరం చేసారు. కొన్ని గ్రామాల్లో పంచాయతి ప్రత్యేకాధికారులు, కార్యదర్శుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతుండగా కొన్ని గ్రామాల్లో గ్రామపెద్దల ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తున్నారు. కాగా మండల కేంద్రమైన గూడూరులో మాత్రం హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ, దసరా వేడుకల నిర్వహణకు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా పాకాలవాగు ఒడ్డున గల బతుకమ్మ ఘాట్ వద్ద బతుకమ్మలు చేతబూని ఉన్న తల్లీకూతుళ్ల విగ్రహాలను ముస్తాబు చేయిస్తున్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనే ఈ ఉత్సవాల్లో ఆరోజు రాత్రి ఘాట్ వద్ద లైటింగ్ కొరకు అవసరమైన ఏర్పాట్లను ప్రారంభించారు. అదేవిధంగా పలు గ్రామాల్లో కూడా బతుకమ్మఘాట్‌ల వద్ద ఉన్న విగ్రహాలకు రంగులు వేస్తూ ముస్తాబు చేస్తున్నారు. మైదానాలను శుభ్రం చేయిస్తున్నారు.




మండలంలోని నాయకపల్లి గ్రామంలో బతుకమ్మఘాట్ వద్ద ఉన్న విగ్రహాల్లో ఓ విగ్రహం చెయి విరిగిపోగా దానికి మరమ్మతులు చేపట్టి రంగులు వేయించారు. మొత్తానికి ఈ సంవత్సరం ఈ పండుగకు పంచాయతి పాలకవర్గాలు లేనప్పటికీ ఉత్సవాలను విజయవంతం చేసే దిశగా అన్ని గ్రామాల్లో ఏర్పాట్లు ముమ్మరం చేసారు. దసరా సందర్భంగా రాక్షస సంహార వేడుకల కొరకు రావణాసురిడి కటౌట్ల తయారీకి కూడా గూడూరులో శ్రీకారం చుట్టారు.

## కొలువుదీరిన వ్యవసాయమార్కెట్ నూతన పాలకవర్గం

కేసముద్రం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం సోమవారం కొలువుదీరింది. ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన పాలకవర్గ సభ్యులు ఆరోజు మార్కెట్ కార్యాలయంలో భాధ్యతలు చేపట్టారు. మార్కెట్ చైర్మన్‌గా గంట సంజీవరెడ్డి, వైస్‌చైర్మన్‌గా పెద్దబోయిన ఐలయ్య, డైరెక్టర్లుగా సంకేపల్లి నారాయణరెడ్డి, చింతకుంట్ల యాదగిరి, ఎండి ఆయూబ్‌ఖాన్, ఆవుల శ్రీనివాస్, కాకి విజయ, కొట్టం రాము, గుగులోతు వీరన్న, చిదురాల వసంతరావు, ఒలం రమేష్‌లు పదవీభాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ సంజీవరెడ్డి మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే ప్రత్యేక గుర్తింపు కలిగి ఉన్న కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు తమ పాలకమండలి ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులను పలువురు పార్టీ నాయకులు, మార్కెట్ ఉద్యోగులు, దడువాయిలు, జర్నలిస్టులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ ప్రత్యేకశ్రేణి కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ కేసముద్రం, ఇనుగుర్తి మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్‌రావు, కూరెల్లి సతీష్, పట్టణ అధ్యక్షుడు రావుల మురళి, మాజీ పిసిసి సభ్యుడు దస్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.



# అర్వనపల్లిలో కబడ్డీ క్రీడోత్సవాలు ప్రారంభం

కేసముద్రం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని అర్వనపల్లి గ్రామంలో అక్కడి యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ క్రీడోత్సవాలను కమిటీ అధ్యక్షుడు షేక్ ఖాదర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసముద్రం, ఇనుగుర్తి మండలాల స్థాయిలో ఈ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు గ్రామీణ స్థాయి నుండే ప్రోత్సాహం కల్పిస్తే వారు జాతీయ, అంతర్జాతీయస్థాయికి ఎదుగుతారన్నారు. రెండు రోజుల పాటు క్రీడల నిర్వహణ అనంతరం ఈనెల 10వ తేదీ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి ఏల్పుగొండ మధుకర్, ఉపాధ్యక్షుడు గంధం రమేష్, కోషాధికారి గంధసిరి యాకాంబ్రం, సాంస్కృతిక కమిటీ అధ్యక్షుడు షేక్ జానీ, కార్యదర్శి బుడిగబోయిన అశోక్, సింగని వెంకటేష్, సింగని మహేష్‌లతో పాటు వీరస్వామి, కందాలరమేస్, చాంద్‌పాషా, సుధాకర్, భరత్, అజిత్, ముజాహిద్, సద్దాం పాల్గొన్నారు.






## చాముండేశ్వరిగా దుర్గామాతకు పూజలు

గూడూరు, అక్టోబర్7, ప్రభాతవార్త



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవరోజు సోమవారం దుర్గామాత చాముండేశ్వరిగా, భవానీ మాతగా భక్తుల పూజలందుకుంది. గూడూరులోని సనాతన శివాలయంలో అమ్మ వారిని చాముండేశ్వరిగా అలంకరించి పూజలు నిర్వహించగా మండలంలోని అయోధ్యాపురం, పొనుగోడు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో అమ్మవారిని భవానీ మాతగా అలంకరించి పూజలు జరిపారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా సోమవారం అమ్మవారిని చండిక రూపంలో భక్తులు పూజించారు. అమ్మవారికి షోడషోపచార పూజలు, హోమాలు, అర్చనలు నిర్వహించగా ఈ పూజల్లో పలువురు దంపతులు, పెద్దెత్తున భక్తులు పాల్గొన్నారు.

## హనుమాన్ టెంపుల్‌కు మైక్ బహుకరణ

గూడూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త



విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా జిల్లాశాఖ ఆధ్వర్యంలో కేసముద్రం మండలంలోని పెనుగొండ గ్రామంలో ఉన్న హనుమాన్ గుడికి సోమవారం మైక్ బహుకరించినట్లు గూడూరుకు చెందిన విశ్వహిందు పరిషత్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మేర్గు నరేష్ తెలిపారు. గూడూరుకు చెందిన ప్రముఖులు ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డి సహకారంతో ఈ వితరణ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్‌రెడ్డితో పాటు బజరంగ్‌దళ్ సభ్యులు నవీన్, విజయ్, ప్రశాంత్, సాయి, శివ పాల్గొన్నారు.

## శివాజి యువసేన ఆధ్వర్యంలో టోర్నమెంట్స్

గూడూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త



దసరా పర్వదినం సందర్భంగా గూడూరుకు చెందిన ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల స్థాయి కబడ్డీ ఓపెన్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నారు. పట్టణంలోని తహసిల్ కార్యాలయ సమీపంలోని మైదానంలో ఈ కబడ్డీ క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నారు. రెండు జిల్లాల నుండి 28 టీములు పాల్గొన్నట్లు యూత్‌క్లబ్ అధ్యక్షుడు కొండ శివ తెలిపారు. రెండు రోజుల పాటు క్రీడోత్సవాలు నిర్వహించగా ఈనెల 8న సెమీఫైనల్స్, ఫైనల్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పలువురు అధికార, అనధికార ప్రముఖులు కూడా క్రీడోత్సవాలను సందర్శించినట్లు తెలిపారు. గెలుపొందిన టీంలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్‌క్లబ్ ప్రతినిధులు కందికొండ శ్రీనివాస్, శ్యామ్, రియాజ్, బన్నీ, శాంతివర్ధన్, అజయ్ పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**జనగామ టౌన్, అక్టోబరు 7 ప్రభాతవార్త :** ప్రజావాణిలో ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన బాధితులు వారి సమస్యల పరిష్కారంకోసం కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు అర్జీలను సమర్పించారు. ఈ ప్రజావాణికార్యక్రమంలో భాగంగా వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 44దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అలాగే జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి బ్యాంకు లింకేజీ కింద రూ.15కోట్ల చెక్కును స్వయం సహాయక సంఘాల మహిళలకు అందచేశారు. అదేవిధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా అన్ని మండల తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని తప్పనిసరిగా ప్రతీ సోమవారం నిర్వహించాలని, అందుకు సంబంధించి విస్తృత ప్రచారం గావించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మండలాల స్థాయిలో ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలని, ఎల్ఆర్ఎస్‌కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలని, మండలస్థాయిలో సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలని అందుకు తగిన యాక్షన్‌ప్లాన్‌ను రూపొందించుకోవాలని, మీ సేవా పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, అధిక సంఖ్యలో వివిధ రకాల సర్టిఫికెట్‌లను జారీచేయాలని, సెప్టెంబరు30వరకు వచ్చిన పెండింగ్ ధరణి దరఖాస్తులను అక్టోబరు 20లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జనగామ ఆర్డీవో కొమురయ్య, జడ్పీ సీఈవో సరిత, డీఆర్‌డీవో వసంత, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈవో కె.రాము, డీఏవోరామారావు నాయక్, డీపీవో స్వరూప, డీఎంహెచ్ఓ రవీందర్ గౌడ్, డీడబ్ల్యూఓ జయంతి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజావాణి ధరఖాస్తులు తక్షణమే పరిష్కరించాలి

### కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



**మహబూబాబాద్, అక్టోబర్7, ప్రభాతవార్త:** ప్రజలు ప్రజావాణిలో చేసుకున్న ప్రతి ఒక్క ధరఖాస్తును తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో మొత్తం 74ధరఖాస్తులు వచ్చాయని వాటి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అంజేయడం జరిగిందన్నారు.

ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు లెనిన్ వ్స తవ్‌టోప్పో, డేవిడ్, జెడ్పిసిఈవో నర్మద, డిసిఒ వెంకటేశ్వర్లు, ఉద్యానవన శాఖ అధికారి మరియన్న, నర్సింహామూర్తి, సురేష్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కేయూలో బతుకమ్మ సంబరాలు

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 7 ప్రభాతవార్త :** కేయూ మహిళా ఉద్యోగినిల నేతృత్వంలో విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో ఈనెల 8(మంగళవారం) ఉదయం 11గంటలకు బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి వ్యవహరిస్తారని, బోధనా బోధనేతర సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు పాల్గొనాలని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉదయ్‌చందర్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### రాష్ట్ర మంత్రి సీతక్క

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్7, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని రాష్ట్ర శిశుసంక్షేమ, గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం మహబూబాబాద్‌లోని ఉదయ్‌చందర్ నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె వెంట ఎమ్మెల్యే ఎమ్మెల్యే మురళీనాయక్, వార్డు కౌన్సిలర్లు వెన్నం లక్ష్మారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఎం.డి హరుణ్, ఖలీల్,చారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

వరంగల్ : వరంగల్ క్రైమ్, వరంగల్ విద్యా, వైద్యం,
ఖిలా వరంగల్, మామునూరు, వర్ధన్నపేట, గీసుగొండ.
హన్మకొండ : హన్మకొండ టౌన్,ఖాజీపేట, దామెర,
ధర్మసాగర్, వేలేరు, ఆత్మకూరు.

వార్త

సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364


## కొనసాగుతున్న తిమ్మన్నకుంట సర్వే పనులు..!

### సర్వే పనుల వద్ద పోలీసుల బందోబస్తు

### హద్దుల ఏర్పాటులో రైతుల సంశయనాలు..!

**కాటారం, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం కాటారం గ్రామానికి చెందిన తిమ్మన్నకుంట సర్వే పనులు ఉద్రిక్త వాతావరణంలో కొనసాగుతున్నాయి. దీంతో ఉన్నతాధికారుల సూచనల మేరకు కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డిలు సంబంధిత అధికారులతో సర్వే పనుల వద్దకు వెళ్లి హద్దుల ఏర్పాటుతో పాటు సంబంధిత రైతుల సమస్యలను నేరుగా విన్నారు. ఇప్పటికే తిమ్మన్నకుంట సర్వే పనులు నిర్వహిస్తుండడంతో కొంతమంది గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఎట్టి పరిస్థితుల్లో సర్వే పనులు నిలిపి వేయవద్దనే ఉద్దేశ్యంతో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డిల పర్యవేక్షణలో దగ్గరుండి సర్వే పనులను కొనసాగించారు. అయినను కూడా సంబంధిత రైతులు హద్దుల ఏర్పాటు విషయంలో సంశయానంగా ఉన్నట్లు సమాచారం. ఎలాంటి గొడవలు జరుగకుండా అధికారుల పర్యవేక్షణలో తిమ్మన్నకుంట హద్దుల ఏర్పాటుకు సర్వే పనులు కొనసాగుతున్నాయి. మరికొన్ని రోజుల్లో పూర్తి స్థాయిలో తిమ్మన్నకుంటకు సంబంధించిన పూర్తి స్థాయి సర్వే పూర్తయి అధికారులు హద్దులు కేటాయించనున్నారు. తిమ్మన్నకుంటను ఆనుకొని ఉన్న రైతులు, స్థానికులు భూమి విషయంలో తగ్గకుండా తమకు అన్యాయం జరుగుతున్నట్లు అధికారులకు తెలియజేశారు. సర్వేలో కాటారం తహశీల్దార్ ఎ.నాగరాజు, కాటారం సిఐ ఈ.నాగార్జున రావు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్, కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు, రెవెన్యూ గిర్దావర్ వెంకన్న, సర్వే అధికారులు గణేష్ జాదవ్, వినయ్, కాటారం పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్, ఇతర శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



